The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండపత్రిక

తూప్రుబజారు, హైదరాబాదు, (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

సం॥చందారూ	౬-౦-౦
అర్థ ,, ,,	౩-౦-౦
విడి ప్రతిక	౦-౧-౦

GOLKONDA PATRIKA

HYDERABAD, Dn.) THURSDAY 20-9-1934

ప్రాతపటి వ్యాప్తికిని జాతీయ ... వెల్ల ప్రతి ... రామచంద్రరావు. ... కారెపల్లి.

1034471

సంపుటము ౯ } శా.శ.౧౮౫౬ శ్రీభావనామసం॥ భాద్రపద శు॥౧౨ గురువారము ౧౯౩౪ { నీ

20-9-1934

కొన్ని అముద్రిత గ్రంథములు

ఆదిరాజు వీరభద్రరావుగారు

(ఈ వ్యాసములోని గ్రంథములు అముద్రితములు లక్ష్మణరాయపరిశోధక మండలివారిచే సమకూర్చబడి శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయములో నుంచబడినవి.)

తాలాంకనందినీ పరిణయము

షష్ఠాశ్వాసముల శృంగార ప్రబంధరాజము గ్రంథ సంఖ్య ౭_౧_౭౧_ని యక్షరములతో ఎట్టి గ్రంథపాతములు లేకున్నది. లేఖకుఁడు బహుళ గ్రంథకర్త.

తృతీయ
పసకాలీనుఁడో కావచ్చును
రింగంటి వేంకటవరసింహాచార్యులు
లియదగు భాగములు
కృష్ణశైలేశుండు మమ్మేలుతఁ
* *

సూవంశ్యమగ్గను శ్రీనివాసార్యుఁడలఁతు
ద్యపమున సా
విభవాను కరుణ్యతపస్వి
శీల్యుఁడు వా
ఏ మార్గల్యుఁడౌనెను సన్మని యలరుఁ॥
అనూరి కులవరేణ్యుం
డానూరి కులాధినాథుఁడై ....
* * * * *
ఆ॥ నూరి కులావతంసుఁడు విశుద్ధ తపస్వి
* * * * *
యతిప్రకరు సన్నిధి పెన్నిధిగా వసింపఁగఁ
యతిపతి యొక కాలమున ....
కం కంటిమి మిముఁ గూరేశుల
గంటిమి మీ వెంటవచ్చు ఘనులెవరో మతిం
గంటిమణిబల్కు వది మా
రింటికిఁ జేరుంటఁగామహీఁ రహికెక్కఁ
* * * * *
జనమనోహరి భావ నాచార్యసూరి
గీ. అట్టికోవిదునకుఁ గూర్మి పట్టయగుచుఁ
బుట్టినిరిఁ బెట్టెఁగొను జగబెట్టి మహిమ
బట్టె చెడబెట్టవిమతులఁ బట్టిమట్టి
దిట్టయగునట్టి వరసింహ దేశికుండు
కం. అనయమతికి...... .
కం. * * * *
వేంకట కృష్ణభావ నార్యోత్తములఁ
బ్రాభవార్యుఁడు,
* * రంగనాయకినిఁ బెండిని
గాఁగొని ధర్మపత్నిగఁ
గీ వృషగిరీశు కటాక్ష సమృద్ధివలన
అమ్మహా దంపతికులర్ మమ్మఁగనిరి
ఇరువురు తనూజాలను * *
కం శ్రీమద్వేంకటరాఘవ
ధీమణి మదగ్రజుండు * *
ఇందల కథాంశము.

బలరాముని కొమారుఁడగు సాంబుఁడు దుర్యోధనుని కొమార్తెయగు లక్షణను బెండ్లియాడిన భారతకథ

(గద్యము)

మ. ఇది భారాశమరంద మాధురివ సౌ
హీన ప్రథా రాఘవా
ర్య దివేశానజభావ నార్యతనుజ
ప్రాప్తాంక మార్గల్యభూ
విదితోద్వేల్లిత కీర్తి సారరసమా
ర్ధ్వి వారసింహార్య పా
పద తాలాంకసునందనీ పరిణయా
ఖ్యాంబు షష్ఠంబగుఁ.

గద్య — ఇది శ్రీమద్వేదమార్గ ప్రవర్తక వీధీ విహరణ వేంకటరమణ చతుర్మూర్తిలక్షణా క్షీరకృపాకటాక్ష వీక్షణా పరిలబ్ధ లక్ష్మలక్షణావహ్యక్య విద్యావిలాస శ్రీనివాస గురుచరణా భ్యసన నిరసనావికాస విమల కల్యాణసారళ్య మార్గల్యగోత్ర భావనాచార్య పుత్ర పవిత్ర కైంకర్యవిధాన వేంకట నృసింహాభిధాన ప్రణీతంబైన తాలాంకనందనీ పరిణయంబను మహాప్రబంధమునందు షష్ఠాశ్వాసము.

చం కలియుగకాలి వాహన శ
కంబులు వేదరసాచలేందు
ఖ్యలు జనసంధు నాంగిరస

హాయన భాద్రపదాసి తాష్టమిఁ
కవితమృదూక్తి నీరస
కావ్యముఁ బూర్ణముగా రచించె న
ర్యలఘుఁడు శేషశైల శిఖ
రాగ్ర విహారిల సత్కృపా౦లిఁ.

ఈకవి నివాసస్థానము నల్లగొండ మండలములోని నల్లగొండకు మిక్కిలి సమీపముననున్న కనగల్లు. కవిమనుమలిప్పుడున్నారు. పై నుదాహరించిన „చం” కలియుగ „అనుపద్యమువలన ఈ కవి తాలాంకనందినీ పరిణయమును ౧౭౬౭ శాలివాహనశకమునకు సరియగు ౧౮౪౫ క్రీ. శ. అనగా ఇప్పటికి ౯౦ సంవత్సరముల క్రిందట రచించినటులఁ దెలియుచున్నది. అనూరి యను విద్యాంసుఁడు రామానుజాచార్యుల శిష్యుఁడో ప్రశిష్యుఁడో „కణింగంటి” యనెనట! అది మొదలుకొని వంశీయులు తింగంటివారయిరని యొక వ్యుత్పత్తి చెప్పఁబడెను ఇంతకు మున్ని వ్యుత్పత్తిని మరింగంటి సింగరాచార్యులను కవి (ఈకవికిఁ బూర్వము నూరేండ్ల క్రింద నున్నవాఁడు) కూడ చెప్పెను రామానుజుఁడాంధ్ర పరిచయము గలవాఁడా? కణింపద మనునది అను దానికి మతిం అనివాడెనా? అట్లు వాడు గాక, కవివంశీయులు మరి యనుఅఘుమానము లేల వాడెదరను సంశయములు సామాన్యముగా స్ఫురింపకపోవు మరింగల్లు అను గ్రామమును బట్టి జాపవిభక్తికముగా మరింగంటియను రూపము నిష్పన్నమయ్యెనేమోయని తలంపనగును.

శాల్మలీ కందనందన విలాసము

ఇది 3 ఆశ్వాసముల ఆంధ్ర ప్రబంధము కవితలోఁ గొలఁదిగా వ్యాకరణదోషములున్నను ధారవరర్గళముగా మనోహరముగా నున్నది. గ్రంథము సమగ్రముగా నున్నది. వ్రాతయంత పరిశుభ్రముగా లేదు రంగనాయకుల కంకితము గావింపఁబడినది కవివాత్స్య అప్పలాచార్యులవారికిఁ గుమారుఁడును, మరింగంటి అప్పలాచార్యులవారి శిష్యుఁడునగు వాత్స్య శ్రీరంగాచార్యులు వైష్ణవ బ్రాహ్మణుఁడు

శాల్మలీకందము అని „బూసుగడ్డ” అచటి కృష్ణదేవుని విలాసముల నికవి శాల్మలీ కందనందనందన విలాసమని పేరుపెట్టినాఁడు మొదటి రెండాశ్వాసములలోఁ బురాణ కథలు చెప్పి, మూఁడవ యాశ్వాసమున బూసుగడ్డలో విష్వక్సేనయుత్సవము జరుపుట, దివ్యదేశము వేయుట మున్నగు చారిత్రకాంశములఁ గవి సరసముగాఁ జెప్పినాఁడు ఈభాగము చరిత్రానుకూలము.

గద్యము. ఇది శ్రీరంగపుర సౌధాంగణ రంగన్మంగళ దీపికా భానుతాంగ శ్రీరంగాంగనానుషంగ శ్రీరంగనాయక కరుణాతరంగితా పాంగప్రసాదిత శృంగార ప్రబంధరచనా ధురంధర సుజనాంగీకృత సుజ్ఞానేంగిత శ్రీవాత్స్యప్పలార్య పుత్ర శ్రీరంగార్యవిరచిత శాల్మలీ కందనందన విలాసంబను ప్రబంధంబునందు సర్వము తృతీయాశ్వాసము

ఈకవి కవిసుతగో అల్లసాని పెద్దన పేర్కొనెను

భేతాళ చరిత్రము

ఇది ద్విపద కావ్యము బంగారు రంగప్ప విరచితము పిల్లలమఱ్ఱిలో దేవాలయములఁ గట్టినవాఁడును, అమనగంటి పురవరాధీశ్వరుఁడును, రేచెర్ల గోత్రుఁడును అగు బేతాళరెడ్డిచరిత్రము. ఈద్విపదకావ్యముఁ బేర్కొనఁబడిన ది బేతాళరెడ్డి మొదలగువారు ఐతిహ్యములూహించినటులన్గాక, ఈపుస్తకమువలన రెడ్డివీర కుటుంబములోనివాఁడని తెలియుచున్నది. రేచెర్ల గోత్రీయుల శాసనములతో నీగ్రంథసారము సమన్వయింపవలసియున్నది

హేమాద్రియను రెడ్డి వీరుఁడు చాలధనము సంపాదించి దానినొకచో నిక్షేపించి యటమఱ్ఱి చెట్టు నాటెనని యది విస్తరించి యటకయోపగా నా మఱ్ఱినే పిల్లలమఱ్ఱి యని వ్యవహరించిరనియు బేతాళరెడ్డికట ధనము లభించెననియు నిందు పేర్కొనబడెను అధనముతో బేతాళరెడ్డి దేవాలయము గట్టించినవిధము నృత్తుల నాగసంగీతము ఇంకను విపులముగా వర్ణింపబడినది రెడ్డి వంశచరిత్రము, పిల్లలమఱ్ఱి ఆలయ నిర్మాణపథము శిల్పుల సృజించు క్రమము మొదలగునవి ఆకాలపు నాగరికత గ్రహింపదగు విధముగ నిందు వర్ణింపబడెను.

ఈ ద్విపదకావ్యమును రచించిన బంగారు రంగప్ప విశ్వబ్రాహ్మణుఁడు అయిన సద్భాశకగోత్రుఁడు. అన్నసముద్రము వీరయ్య పూర్వము రచించిన సంస్కృత గ్రంథమును అనుకరించి, యీద్విపదకావ్యమును దాను రచించితినని గ్రంథకర్త యీక్రిందివిధముగాఁ జెప్పినాఁడు

„విశ్వకర్మాన్వయ_విజ్ఞానమూర్తి
శాశ్వతంబైన సద్భాశకగోత్ర
సహితుండు రంగప్ప సర్వజనహితుఁడు
అతని కులపతి ఆలికేలవేణి
అచ్చయాంబకు సుతుఁడ శ్రీకృష్ణ
దగమద్భవింపను దనర నాతనికి
సతలింగమాంబకు సుతు తాతపేర
నాము ధేయముగలయ వయ మొప్ప నాకు
వలనొప్పు బంగారు వంశంబునందు
సద్భకంఠాయెను సత్కీర్తిలోపలను
పిల్లలమఱ్ఱి సోమేశ్వరకృపను
తరలభమున సువాక్య ప్రౌఢి మెఱయ
చెప్పితి భేతాళ చరితమిప్పుడును
అన్నసముద్రము చిన్నవీరయ్య
మునుపు చెప్పిన శ్లోకముల చరితంబు
తెలుఁగు ద్విపదగ విపులు తెల్లమింపబడి
మృదువైన యీవాక్య మచ్చట వినుఁడి.

కవిత్వములోఁ గొంచెమేని పటిమ గానరాదు మంజరీ ద్విపదగా నీపొత్తము వ్రాయఁబడియున్నది శౌనకాది మహామునులకు నైమిశారణ్యమునందు సూతుఁడీకథ చెతిగించినటుల నిందుఁగలదు అందందు శాలివాహనశకములు, సంవత్సరములు, మాసములు, సూచింపఁబడినవి గాన చరిత్రమునకు సాధనముగా గ్రహింపదగును గాని ప్రమాణముగా గ్రహింపవీలుకానటులున్నది॥ ఈగ్రంథమునకు మాతృకయగు సంస్కృత కావ్యము ఇంతవఱకు లభించలేదు

కవికాలముగాని, స్థలముగాని, యితరాంశములు గాని తెలియరావు.

భైరవ తంత్రము

ఇది సంస్కృత శ్లోకమయము. ౨౪ పటలముల గ్రంథము గ్రంథము సమగ్రముగా నున్నటులఁదోఁచును. గ్రంథమంతయు ౨౭ తాళపత్రములపుటలపయి వ్రాయఁబడినది గ్రంథాది

శ్లో. శ్రీహర మహాకాంతం భైరవం భీమవిగ్రహం
నమస్కృత్వా ప్రవక్ష్యామి భూతతంత్రం సుపావనం
గ్రంథాంతమునందుగల శ్లోకము.
ఏతత్తంత్రం మయాప్రోక్తం గోపనీయం ప్రయత్నతః
ప్రియశిష్యాయ దాతవ్యం ప్రతాయచ విశేషితః
ఇతి భైరవాగమే భూతతంత్రే సప్తవింశతి పటలః॥

ఈగ్రంథకర్త జైనుఁడును అలంపూరు నివాసియునగు మంథానభైరవుఁడు కానోపు ఈయన తంత్రగ్రంథము లెన్ని యో వ్రాసెననియు దీనికే మంథానభైరవ తంత్రమని యొక నామాంతరముగలదనియు వినికి ఈయన పదియవ శతాబ్దమునకుఁ బూర్వుఁడు

ఈగ్రంథమును గూర్చి లఘుప్రశంసనన్నె చోడుని కుమారసంభవ పీఠికలో మానవల్లి రామకృష్ణకవి ఎం ఏ గారు వ్రాసియున్నారు ఈ యపూర్వ గ్రంథము జాగ్రత్తగా శోధింపదగినది.

గ్రంథ విమర్శనము

శ్రీకృష్ణ భారత సారిక సప్తకము

కర్త. వా. రామసుబ్బారాయుడు బి ఏ గారు, స్నేహలతా కవితా సంఘము కొల్లాపుర సంస్థానము పుటలు ౨౨.

శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిలు గ్రంథకర్త గారికి గురువులని చెప్పుకొనినారు. గురుభక్తి పరాయణతయే ప్రధాన కారణము కాదనియు నిజముగా భారతము కవిత్రయముది కాదని మరల తెలిగించుటలో సామర్థ్యము గురువుగారికి కలదనియు, దానియావసర మున్నదనియు, ఆవశ్యకత మున్నదియు కలదనుటతో కృష్ణమూర్తి శాస్త్రిగారి కవిత్వమును బొల్లి మాపుటను నిరసించుటకు పూనిన యుక్తి న్యాయములు పరికించుటను నిరూపించు దీర్ఘగ్రంథము

స్నేహలతా కవితా సంఘము

కర్త వా. రామసుబ్బారాయుడు గారు బి ఏ. కొల్లాపురము పుటలు ౩౨ ఈసంఘము ౧౯౨౭లో కొల్లాపురమందు స్థాపించబడి. అందు కవిత ప్రధానమగునది. ఈసంఘ విధానములు సభ్యుల పేర్లు వారి రచిత గ్రంథములు ప్రకటించుటయే యిందు కలదు. ఆంధ్రదేశమందు ప్రసిద్ధి గాంచిన పండితులతో చాలమంది తమ సభ్యత్వమును ప్రశంసాపత్రములను పంపినవి యు నిందు ప్రకటించియున్నారు. ప్రకటించిన యాంధ్రదేశమందు కవితాసంఘములు, చాల కలవు ఆసంఘము లందలి సభ్యులు చాల గ్రంథములు అనేకాక్షరములు రచించి ప్రకటించినారు కాని నిజాము రాష్ట్రములో స్థాపించబడిన కవితాసంఘ మదొక్కటే నిజాము రాష్ట్రములో కవులు లెండోపలెండలుగా తామరతంపరగా నున్నారని ఘంటాపథముగా చెప్పగలము, ఈకవులు కేవలము స్త్రీలేకాక్కు సభ్య వర్ణకవుల భాషలు కొంగిలించి ఆడ్డాదిడ్డి పాటలు యాంకెయ్య చంద్రమ్మ పాటలవంటివి గ్రామములకౌర అఖండ పాండిత్య ప్రభావము నిజమూల కవితాధార, భావపరిపకముకలిగిన కవితల్లుకారు కలరు ఆట్టి కవులందరిని సన్మార్గ మునకు కొనిపోవు దీనితో గలుగు సంస్థయే యుండిన, ఇట్టి కవుల కందరికిని స్వగ్రంథములు ముద్రించి వారిని సభ్యులను గా చేయు ప్రయత్నములు జరిగిన బాగుండెడిది

జాబులు

ఆంధ్రమహాసభకు మరికొన్ని సూచనలు

౩-౧౧-౧౯౨౭ వ నాటి గోలకొండ పత్రికయందు ప్రకటితమైన శ్రీయుత గంగరాజు రఘునాథరావుగారి, ఆంధ్రమహాసభకు కొన్నిసూచనలు" అను వ్యాసము నిజాము రాష్ట్రమునందలి ఆంధ్రోద్యమ చరిత్రను సాకల్యముగ వివరించును తృతీయాంధ్రమహాసభయందు చర్చింపదగిన ముఖ్య విషయములను గురించి చక్కని మార్గదర్శిత్వమును గావించు చున్నది వ్యాసకర్తలు వెలిబుచ్చినట్లుగ, కేంద్రసంఘ కార్యదర్శులును, త్యాగధనులును, సేవాపరాయణులునగు శ్రీయుత మాడపాటి హనుమంతరావు పంతులుగారి నిరంతర ప్రచారము వలననే మన ప్రాంతమందాంధ్రోద్యమ మింతవరకు సజీవముగ నున్నది. ఆసతతముగ నేను కేంద్రసంఘమున కిట్టి శాఖాసంఘములను జేర్పించుటను, నిజాము రాష్ట్రాంధ్రుల ప్రస్తుతోన్ముఖాభివృద్ధి పెట్టి కిషనుసమయమున నేవురవ శ్రీపంతులుగారి యాత్మీయ సేవా పరాయణత వలనను, కార్యకుశలతవలనే దేశమందలి సమస్త ప్రజాసంస్థలును, కొలదిగనో గొప్పగనో కేంద్రసంఘముతో సంబంధము గలిగియున్నవి ఇందులకు నిజాంరాష్ట్రాంధ్రులు శాశ్వతముగ పంతులుగారియెడ కృతజ్ఞులుగ నుండుట నిరాడంబర త్యాగము, దేశహితము నైశిక లత్యమగలవారగు శ్రీపంతులుగారు మన ప్రాంతపు ఆంధ్రోద్యమ పితామహులని గీర్తింపదగినవారనిన వందిమాగధోక్తి యెంతమాత్రమును గాదు.

శ్రీయుత రఘునాథరావుగారు సర్వసామాన్యముగ జాత్యభ్యుదయమును గోరెడు సంఘసేవకు లాచరింపదగిన సమస్త కార్యక్రమములను గురించియు విపులముగ సులభశైలిని జర్చించియున్నారు సార్వజనిక సంస్థల సాంప్రదాయముల ననుసరించి సాయుధములు నిర్మాణము గావించుటను గురించియు శాఖాసంఘముల స్థాపనను గురించియు జేయబడిన సూచనలు అమూల్యములైయున్నవి. పరస్పర సంబంధములేక సొంతబలిక శక్తిపరముగ గాని, మిగుల స్వల్పమగు సహాయము నిరంతరముగ ప్రజాసమిష్టిపక్షమున గాని నాచరింపబడు ప్రజాహితకార్యములు ప్రయోజనము వడకుండ మిగుల బలహీనమైయుండునని ప్రత్యేకముగ వ్రాయ బనిలేదు అందువలన మనప్రాంతపు ప్రజాసామాన్యమునందు సమయమున ప్రబోధము గలుగవలెనన్న, నొక కమబద్ధమైన విధానము ననుసరించి దేశమందలి సమస్త ప్రజాహిత సంస్థలకును పరస్పర సంబంధ మేర్పడుటకును, ఇట్టి సంస్థలకును కేంద్రసంఘమునకును కేవల మాత్రమగు సంబంధము గాక నిజమగు సంబంధ మేర్పడుటకును, ఆంధ్రోద్యమమునకును విభిన్నమగు కార్యక్రమ ప్రయత్నములు గావింపవలసి యున్నది. దేశమందంతట నిట్టి శాఖాసంఘములు విరివిగ స్థాపింపబడనంతవరకు, ప్రజాసామాన్యమందట్టి ప్రబోధమును సాధ్యముగాదు ఆంధ్రమహాసభ ఈమహత్తర విషయమును నొక ప్రధాన తీర్మానముగ నంగీకరించుటయే గాక, వెంటనే దాని నాచరణయందుంచుటకును బూనుకొనునట్లు చేయుకోరము దేశహితమును గోరెడి ఆంధ్రమహాజనము లందరును వహింపవలసియున్నది

ప్రత్యేక వ్యక్తులకువలెనే, జాతులకును కొన్ని వ్యక్తిమానములు, జాతీయమును ప్రజాహిత సంస్థలకును సహజముగు బలహీనతలే యున్నవి, కాని మారువచ్చులును, అనుభవ కాలమునగు ప్రజాహితోద్యమమునకు కట్టి జాతీయతాస్వాభిమానములను వ్యక్తిత్వము లెవి, యుక్తమార్గర్శకత్వముతో విలువైనగ పడునట్లు జాగ్రత్తపడవలెను, రాష్ట్రీయ నాయకులును, మండల నాయకులును కొంత వరకుకొన్ని త్యాగము లైనను విశిష్ట ప్రాంతములందు జర్యలను సాగిపువారు ప్రజాసామాన్యమును బోధించినయెడల, క్రమ ముగ సన్నగిలుచున్న జాతీయతాస్వాభిమానము లవసోత్సుకతకొర ముకలుగ నుత్తేజితమై విజ్ఞానప్రచారము వలనను, మూఢవిశ్వాస నిర్మూలన మునకును ద్వేషదృక్పథమునకును తావు నివ్వరాదు కేంద్రసంఘమునకు విషయములను శ్రద్ధవహింపకుండుట, నిమ్న వర్ణముల యొకయు, అస్పృశ్యులయొకయు, ప్రజాసామాన్యము యొకయు పరిస్థితులను గణింపనందున చేయనిదయుండు చున్నాను. ఆంధ్ర మహాసభ యుద్యమములు సందర్భమునవలనను గుర్తించి వానిని నివారించుటను, ఇక నుండియు స్త్రీవిద్యాప్రచార నిరంతరాయముగ గావించుటకును కేంద్రసంఘమునకు శ్రద్ధ వహించవలసియున్నది

ఏయుద్యమమైనను అనుభవమునకు గ్రహింపవలెనన మనయొక్క శక్తి యుంతకుంచెను ఎక్కువలుకుసగు నాయకులకును [illegible] ప్రచారకులు నావశ్యకము. పలురకములు వందలకొలదియు సర్వసాధారణముగ గ్రామములందు నేడాంధ్రోద్యమము నారంభమైనను, పురము లకు గాని లేవ యుత్సాహులగు యువజనుల చేయూతయే కావలయును ప్రతి గ్రామమునందలి యుద్యమనిర్వాహకులు నిట్టి యువకుల త్యాగశీలుర విచారణలును కూరిచి సంఘమయమున్నచో, మీయుద్యమాభిమానము దేశ హితచింతనమునకు, నాయకుల కింతమాత్రము దీపించునుకొనిరిగినదవ్యనహారపరిజ్ఞానమును, ఆశ్రమమును లేకపోవుటచే దేశజనులకు గాని, ఉద్యమ వ్యాప్తికి గాని విశేషముగ ప్రయోజనకారులు గాకున్నారు.

మనసమిష్టిమునును ఇతర ప్రజాహితోద్యమ నిర్వహణ విధానముల బరిశీలించుటవలన గుణపాఠము నేర్చుకొనవచ్చును ఉదాహరణముగ స్కౌటు ఉద్యమమును గాని, సహకారోద్యమముమగాని విమర్శింతము. స్కౌటు ఉద్యమము సరియైన నిర్మాణమును కట్టుబాట్లుగల యొక కేంద్రసంఘము యొక్క యాధీనమందుండి, ఉద్యమవ్యాప్తికి సహాయభూతుల గు స్కౌటు మాస్టరులకు తగినశిక్షణ గరపుటకై ప్రతి సంవత్సరము అనువుగల ప్రదేశములందు శిక్షణ శిబిరముల నేర్పాటుచేయుచున్నది అందు వారికి ఉద్యమ ప్రాశస్త్యమును గురించియు, మూలసూత్రములను గురించియు నిర్వహణవిధానమును గురించియు బోధింపబడుచున్నది ఇంతేగాక వారిప్పటికిని స్కౌటు మాస్టరుల కార్యక్రమాచరణము కేంద్రసంఘము యాజమాన్యమునను, పరిశీలనమునను జరుపబడుచున్నది స్కౌటు ఉద్యమ విద్యార్థులకింతగ కమపడి శిక్షణబొందుట, శిక్షణము పూర్తియైనపిమ్మట నుద్యమ వ్యాప్తికి బోధించుట, ద్రవ్యరూపమును కొని కొనిసప్తేశమునుండి గాక, ఆత్మ సంతృప్తికిని ప్రజల యొడ ద నిమిత్తనుల లోగొనుటకే యున్న విషయము గమనింపదగినదై యున్నది

సహకారోద్యమమునందును కడిపట ప్రజాహితోద్యమమునందు నిట్టి స్వక్రమ విధానము కేంద్రసంఘ యాజమాన్యము, కార్యకర్తల శక్తి సామర్థ్యముల తెంపొందింప జేయుటకు శిక్షణాశిబిరములు మొదలగు నిబంధనలు యేర్పాటైనవి మనము గనుగొనుచున్నాము

మనము నిజమైన సంఘసేవకులము గావలెననియెడల, మనసేవవలన ప్రజాసామాన్యమునకు లేశమాత్రమైన నుపకారము జరుగవలెననియెడల, సుత్యాగాభిమానము కలిగియుండుటయే గాక మనయందు కర్తవ్యకమైనగు శక్తిసామర్థ్యము లగవలయునన్నది ఎట్టినిర్మాణ కార్యక్రమము, నాచరించుటకును, ఉద్యమ కార్యకర్తలాయా ప్రత్యేకకార్యముల గురించి విశేష పరిజ్ఞానము గలిగియుండుట యావశ్యకము గ్రామపునర్నిర్మాణమునకై నాయకులకును విద్యాప్రచారము, ఆరోగ్యప్రచారము, స్థానికస్వపరిపాలనము, ప్రారంభవైద్యము, సహకారోద్యమము మున్నగు నాయకులకు కావలయిన కరముల విషయములందు సామాన్య పరిజ్ఞానమైన గలవారుగ నుండవలెను మనమాయందలి, భారతదేశసేవక సంఘము (సర్వెంట్సు ఆఫ్ ఇండియా సొసయిటీ) ఇట్టియాదర్శములతోగలిగి సంఘసేవకులను సిద్ధముచేయుటయందు దక్షత గనబరచు చున్నది. పల్లె సేవకులను తయారు చేయుట కేర్పడిన సంస్థలితరములునుగలవు మనప్రాంతమున నే యాంధ్రోద్యమమును నిర్వహించుచున్నవారి కుదరక సంఖ్యా ఉద్యమ నిర్వహణమునకును వ్యాప్తికి నెట్టి సాయమును జేయలేనివారుగ నున్నారు అందువలననే మన్యమములు నేడు ప్రజాసామాన్యమునందరి నాదగమనముతో నాస్యముపయుక్తమునున్నవి ఆంధ్రమహాసభ యీ ముఖ్యలోపమును గుర్తించి ఉద్యమనిర్వాహకులకు శిక్షణాగరపుటకై, ప్రతిసంవత్సరము వేసవి సెలవు కాలలు, శిక్షణాశిబిరముల నేర్పాటుజేయుటకు శ్రద్ధ వహించి యున్నది ఇట్టి స్వకమపద్ధతిని ప్రచారము చేసినప్పుడే, నేడు దేశము నావరించికొనియున్న అవిద్య మూఢవిశ్వాసములు, దు రాచారములు, యున్నస్థితిగతులను పరిస్థితులను ఆయా ప్రాంత్యములు, గ్రామపంచాయతులు, స్థానిక సంఘములు, సభాభిర్వాహకులును, ఆంధ్రమహాసభకు సమస్తమును గురించి ప్రత్యేక శ్రద్ధవహించి ఆంధ్రోద్యమ వ్యాప్తికిని తోడ్పడి కాపాడునటను కోర్కె. దొరదు నాక

పి ఎస్ రామచంద్రరావు.

బాలభారతి యువజన సంఘము

కాకతువల్లి

తృతీయాంధ్రమహాసభ

మ రా. రా శ్రీ

కేంద్రసంఘ కార్యదర్శులకు,

అయ్యా,

మీకు ౩౦ వ తేదీని గల గోలకొండ పత్రికయందు "తాళపాత్ర విశేషంముగస్తే" ప్రకటించిన దానివలన ఆగస్టు నాల స్వల్పధరను నొసగు విషయం తెలిపి నేను మీ కృతజ్ఞతను తెలుపుచున్నాను నాకగొప్ప ఉత్సాహము మాత్రము వసంతోషము ఆంధ్రము కలిగించుచున్నది అదియేమన మనదేశపు జనులలో అనేకులు లెక్కలేనంత కష్టాలను, ప్రజల సమావేశ సంఖ్య తక్కువ యుండుటవలన లాభము పొందువారు యుంతవు తక్కువ

మీరు యిటువంటి స్వల్పధరకు నొసగు మీల కలిగించుటతో తృప్తిపొందక కొద్దికాలములో జరుగబోవు ఆంధ్రసభలో నెట్టివారలైన మనదేశమునుండి వెళ్ళగ రూపాయలు ప్రుయును నొకచిన్న కమిటీ యేర్పాటుచేసి వారు యీ ప్రయత్నములు, రాజకీయ సంబంధములకు విషయములు కొన్ని. ఇవి కేవలము శ్రీ ప్రకాశంగారి కనుసన్నల శ్రీయస్వయంసేవకులలో పెట్టుట దీనివిషయము మీకు గొప్ప అధికారుల సహాయము కోరవచ్చును బ్రియాం (Bryan) దొరవారి వంటి వాలుదేశమునకు యేమి చేయవలెనో, అది మనదేశములో గొప్ప అంగ్లేయ ఉద్యోగులు, ప్రజలు, టాస్కుల చోరవారలు చేయవచ్చును వారలను యీవిషయములో యెలాటి ఆక్షేపన వుండదనుకొను మీరు దీనివిషయము యెక్కువగా శ్రద్ధవహించితే నైజాము దేశపు ప్రజలు ముఖ్యముగా పాలకులు (వీరు యెక్కువగా యీసభకు వచ్చినవారు) మీకు హృదయపూర్వకముగా కృతజ్ఞత చెలిపెదరని ముఖ్యముల కల్పనముగా భావించెదను

మీవంటి అనుభవజ్ఞులకు నావంటి అనుభవములేని నేను వ్రాయు సూచించుటకు క్షమింపగోరదను

ఇట్లు

బి నరసింగరావు

ఆదిహిందువుల గణపత్యుత్సవము జరుగుట

ఆదిహిందూ సాంఘిక సేవాసమితి వసటరు శ్రీముఖము గా సుమారు పది సంవత్సరములనుండి గణపతి మహోత్సవము జరుపుచుండెను శ్రీయుత కందుల రాజరెడ్డి శేశినాథ రెడ్డిగారు వంటావారు ప్రోత్సహించి ఉత్సవములు జరుగచున్నవి జరుపువారు ఈ సంవత్సరము శ్రీయుత కందుల రాజరెడ్డిగారు కొయ్యల పడియున్నారని తెలియుచున్నది ఆదిహిందూ నాయకులు యెందరో యున్నారు ఒకరు కొనుటకైనను యీ ఉత్సవమును జరిపించుట యెంత భాగ్యముగానో నాయకులకే తెలియును. పదిసంవత్సరములనుండి [illegible] పేరు ఉత్సవము న జరిపించుట బాగుగాను గాన ఆదిహిందూ నాయకుల సూచించుట ఏమనగా సమయము మించినను ఆనంతచతుర్దశి వరకు యున్నది ఆదిహిందువు నాయకులు కూడుకొని పూర్వము వలె పూర్తిచేయగలరని నా విన్నపము

ఇట్లు

ఒక ఆదిహిందువు

గోలకొండ కవిసంచికా

ఏతద్వినూత్న చారిత్రక ప్రబంధ ప్రచురణా యాముక్త ప్రతిసరాబిభ్రాణః అభిమానత దగేశీస రాః బహవో ఇత్యగ్రౌషమ్ అథజాచాతి తేలవిర్భూ తం యద్యప్యజ్ఞాత మజ్ఞాత వానిష్ఠ పారేషు తైరా టం నగరం కుమారాణామ కవివరలోయం విజయ పథ ష్ఠకవి వమయ సాచిర సమముష్టేత్యేసగర్వం నిర్వహం తనుముం ప్రతికొసంపాదక సుధియమం సదా కశుర్యాడీ ద్రుశ్రప్రవృత్తిం జగత్. ఆతోము ప్యవోధిక చేతో విశదతాయు రారోగ్య భాగ్యో దయశ్చ భూయాదితి వ్యాకరంస్తై బహుముఖం

ఇతి

గీర్వాణ వాణీప్రవీణ

అచి రాఘవాచార్యమిశ్రా, అపునూరు

చిరకాలమునుండి యీ నవరాష్ట్రమున [illegible] టించిన భాషామతల్లికి తన "గోలకొండ" యను నుంగునిడ్తాయై నూతన పత్రమును గూర్చుచుండుట లోకవిదితము.

చం॥ తెలుగు నిజాము రాష్ట్రమున
దీపనటంచు సహోదరంబుగా
బలుకుచు ౧౦౦ వేయు ప్రతి
భావయ తెల్లర పల్కుటీరు ని
స్ఫల ముంచుచు నెంచి కృషి
సల్పను నుంటిని గోలకొండ ని
యలఘు ప్రచారయత్న మహా
సాఫలియింపక పొవ్వుసేయిక
ఆకుల లక్ష్మీనారాయణ

జిల్లాల వార్తలు

హింగోలీ తహస్సీలులో ద్రవ్యాపహరణము

అబ్దుల్ ఖాదరుఖాన్ అను తహస్సీలు ఉద్యోగి ద్రవ్యమునపహరించి మొగము తప్పించినాడని తెలిసినది

మహ్యూబాదులో ప్లేగు

ఇచ్చట ఈ వ్యాధి రాములు పాకీ అనువారికి తగిలి నది.

హనుమకొండ నగరాభివృద్ధి సూచనలు

గ్రంథాలయ వార్షికోత్సవము

(స్వకీయ విలేఖరి)

హనుమకొండ —

శ్రీరాజరాజ నరేంద్ర గ్రంథాలయము యొక్క [illegible] వార్షికోత్సవము, రజతోత్సవము జరుపవలయునని ఇచటి భాషాభిమానులు చిరకాలము నుండి సంకల్పించినను అనివార్యములగు యిబ్బందులవలన ఇంతవరకు జరుపబడలేదు. గ్రంథాలయ కార్యనిర్వాహక సభ్యులు ఉ [illegible] సాయంకాలము సమావేశమై ఈ వెంబడి తేదులందు గ్రంథాలయ ప్రవేశోత్సవము, [illegible] వార్షికోత్సవము, రజతోత్సవము జరుపుటకును [illegible] గ్రంథాలయాభివృద్ధికొరకు [illegible] రజతోత్సవ సంచిక గ్రంథమాలను [illegible] బడినది. ఈ ప్రవేశోత్సవమునకు [illegible] శ్రీ [illegible] గారిని [illegible] [illegible] యొకవిద్యార్థి [illegible] ప్రయత్నములు జరుగుచున్నవి

ఒరంగల్లు వాగ్దేవి శాసన గ్రంథాలయము

దొరతనము [illegible] గ్రంథ నిలయమును [illegible] [illegible] [illegible] మిగులవిలువగల [illegible] [illegible] [illegible] మొదగొండ [illegible] ఇచ్చినది [illegible] ప్రభుత్వ [illegible] భవనము [illegible] టచే నూతనభవనము [illegible] నత్యవసరము గానున్నది. గ్రంథని లయమును అద్దెయింటిలో చేర్చి నూతనభవన నిర్మాణమునకు నూతనకార్యదర్శిగారు ప్రయత్నము గావ ప్రయ త్నించుచున్నారు. త్వరలో వార్షికోత్సవము జరుపుటకు ఆ

లోకములు జరుగుచున్నవి

నగరాభివృద్ధి సూచనలు

ఓరుగల్లులోని వీధులు చిన్నవి యగుటచే బాటసారులు బండ్లునడచుట కష్టముగానున్నందున వీధులు విశాలము చేయుటకు ప్రయత్నములు జరుగుచున్నవి సాయంకాల విహారమునకనుకూలముగ కొలను [illegible] విశాలమైనవిగా నేర్పరచబడినవి అందము వెంచీలు లైటులు ఏర్పరచబడినవి వీధులలో దివిటీదీపములమర్చబడినవి నీటివంపు లు ధర్మసాగరము చెఱువునుండి తెప్పించుటకు కృషిజరుగుచున్నది అచిరకాలములో విద్యుద్దీపములు ఏర్పాటుచేయుబడునన్నది చరిత్రసలమగు ఓరుగంటికోటలోని నాలుగు ద్వారములమధ్య నొక చారిత్రక చిహ్నము నెలకొల్పుటకును ఆచటి చారిత్రక పరికరములు ఖుషీమహలులో భద్రముచేయుటకును ప్రయత్నములు జరుగుచున్నవి. నాలుగు ద్వారముల మధ్యనున్న గృహములు ఖాళీచేయబడినవి. ఖుషీమహలు చిత్రాలుపూలమొక్కలచే [illegible] దీనిని ఓరుగల్లు చారిత్రక చిహ్నములను ఇనుపసభయులు [illegible] పరిశోధనసంఘము వారి పక్షమున నగరాలో [illegible] జాగ్రత్తగనుంచుచున్నారు.

వినాయకప్రతిష్ఠాపనము

ఈసంవత్సరము అన్నాసాహెబ్ రామరావుగారి బ్రాహ్మణవాడలో ఒక మేడపయినను వినాయక స్థాపనము జరుపబడినది రెండేండ్లనుండి కార్యనిర్వాహకవర్గమువారు రామ కార్యక్రమము నిర్వహించుచున్నారు. ఉపన్యాసములు భజనలు జరుగుచున్నవి శనివారముదినమున సాయంకాలము నుండి గొప్ప ఊరేగింపు వినాయకవిగ్రహమును వీధులలో త్రిప్పుటకు జరుగగలదు ఈయుత్సవ ప్రయత్నమంతయు వాలు రు నిర్వహించుచున్నారు

ప్లేగువ్యాపించు వదంతి

ఓరంగల్లు హనుమకొండలలో ఈ మధ్య కలరా వ్యాపించెను. కొందఱుమరణించిరి ఆరోగ్యశాఖవారికృషిచే ఇప్పటికి చాలవరకు శాంతించింది కాని మరల ప్లేగు వ్యాపించు సూచనలు కలవనియు ఎలుకలు పడుచున్నవనియు వదంతులు వ్యాపించుచున్నవి ఆరోగ్యశాఖవారు ప్రజల జాగ్రత్తగా నుండుటకు హెచ్చరించుచున్నారు. ప్లేగు తరుణమున క్యాంపు ప్రవేశించినందగిన ఖాళీస్థలములన్నియు ఆటవరములచే జలమయములుగానున్నవి ముందెట్లుజరుగునో యను భయము ప్రజలపీడించుచున్నది

భువనగిరి ఉరుసుషరీఫ్ వేనకువేలు చంద

(స్వ వి.)

ఈ సంవత్సరము భువనగిరి యందు మొహర్ ౧౮-౧౯-౨౦ తేదులలో (మూడురోజులును) హజ్రతు జమాలెబహార్ [illegible] ఉరుసు మిక్కిలి జయప్రదముగా జరిగెను ఇచ్చటి సర్వంతాలూకదారు సాహెబు రాత్రింబవళ్ళవక మిక్కిలి శ్రమపడి జాగరూకతతో చేయించిరి వేలకువేలు చందాలు వసూలు చేయబడెను తాలూక మొత్తమునుండి గ్రామాధికారులు, పనిపాటువాండ్లు అవసరసామాగ్రిసరకులతో ఇందేజాంకుడించి పిలుపించబడిరి అవ్వాలసాహెబ్ అత్తారి మొహియుద్దీన్ సాహెబ్ ఇనకను అనేకులు ఉన్నతోద్యోగస్థులుగూడావచ్చిరి అనేకులకన్నివిధముల సత్కారములు జరుపబడెను మొత్తముమీద ఇచ్చటి సర్వంసాహెబ్ మిక్కిలి నిపుణతతో ప్రశంసనీయముగు ఏర్పాటులు గావించిరి నవాబ్ నిజాం ప్రభ్విగారు జయచేసినరోజు సాయంత్రము పెద్దబడినద్దు గుర్రములపరుగు, సైనిక ప్రదర్శనము గావింపబడెను. [illegible] బండలగుండ్లపూజ చేయబడెను తెల్లవారితుదయము ౯-౩౦ ఆకాశవిమానమువచ్చి గ్రామం వెలుపల [illegible] వేలకొలదిజనము చూడవచ్చిరి వెషూవసులు ఆకాశమునందు విమానము ఎగురు చిత్రగతులవలడి ప్రజల నానందపరచిరి

పశు వైద్యానికై నిరీక్షించుచున్న గ్రామములు

(ఒక విలేఖరి)

వర్షములు

మాదేపల్లి, ౨౭-౧౧-౨౮

[illegible] మాదేపల్లి గ్రామములో [illegible] [illegible] కప్పయము నాటయోకాని, ఒకచిన్నకైన పడియందు పునాసపైరులు నష్టమైనవి [illegible] మిక్కిలి [illegible] ప్రాశస్త్యగనే యుండిపోయినవి విశేష చిరకు [illegible] [illegible] పచ్చారిపన్ను తప్పకని, ఎల మైనకొన్ని పరిమితులకు లేకున్నను కష్టముతో ఆలికినారు గతవర్షముకన్న సేయబడినవి హీనముగానేయున్నవి. దయాను నవముతను మహా ఘనతవహించిన మన ప్రభువుగారు గతవర్షము నుండి పన్నులోని కొంతభా

గము మాఫీచేయుచున్నారు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కలుగుట యనుకొందుము తేకుండియున్నది సర్వోత్రసక్షర మిటలో పొంది [illegible]

పశువ్యాధి

దీనిక్రింది పత్రికయందు వర్ధింగాపురంలో పెద్దరోగము వలన అనేక పశువులు నష్టమాయెనని ఇతర సమీప గ్రామాల లోకూడ ఈ వ్యాధివలన చాల నష్టమాయెనని [illegible] పశువులు నష్టమైనందున లొటాకము నిండినను కూడ, రైతులకు దున్నుటకు యెద్దులేనందున అదికొద్దు చేయుటకు కష్టముగానున్నది. కొత్తన అలిపన్ను మాఫీ యిద్యగలరని జనాబు తహసీల్దారు సాహెబ్ (తాలూకా [illegible]) గారివద్ద దరఖాస్తు యిచ్చిరని తెలిసినది నిమ్మపల్లిలో ఇదే పెద్దరోగమువలన యిదివరకు ౧౨౦ పశువులు చనిపోయినవి గ్రామమంతట ౩౦౦ వీమారుతియున్నవి వీటిమందుకొరకు జనాబు పశువుల డాక్టర్ (తాలూకా [illegible]) గారివద్దకు బంపగా, "అనేకసార్లు యీవ్యాధివుండుటవలన మందులు అయిపోయినవి మందులు వచ్చిన తరువాత వత్తుము" అని అభయమిచ్చుటచే వారిరాకకై గ్రామవాసులు యెదిరిచూచుచున్నారు

కలరా

మల్లారం, సిరిసిల్లగూడెము, తేమలవాడ మొదలగుగ్రామములలో కలరా వ్యాపించి ప్రతిగ్రామములో ౧౦-౧౫ మంది వరకు చనిపోయినారు. ఇక ముందు యేమికానున్నదో తెలియదు ఇంతవరకు కప్పుతేదు కరీంనగరంలోకూడ కలరా వ్యాపించినందున పాఠశాలబాలురు తమతమ గ్రామములకు వెళ్ళిపోయిరని తెలిసినది

పోసన్నపేట సప్తాహము

(ఒక విలేఖరి)

ఆలేరు స్టేషన్ సమీపమునగల పోసన్నపేట అను గ్రామములో కొలది దినములక్రిందట "నారదసప్తాహము" నువేరున యేడుదినములు హోరాత్రంబులు భజనలతో, హరికథోపన్యాసములతో, శ్రీశివపురాణ రామాయణ భగవద్గీతాది సద్గ్రంథపారాయణములతో అధ్యాత్మతత్వ విచారణమంతటుల జీవేశ్వర సంయోగవియోగ విచారణతర్కవాదములతో నిండి, యెట్టినాస్తిక హృదయమైనను కరిగిపోవచ్చింతోన యుత్తమమగునట్లు ఒకమహోత్సవము జరుపబడినది జాతివైషమ్యములేక, కుంటి, గ్రుడ్డి, మాల మాదిగ మొదలగు నానావిధ జాతులవారు కాన్పించెనంగ యేడుదినములు సంతుష్టంగా భోజనములిడి, సజాతీయ వ్రుత్తిగల బ్రాహ్మణులకు తగుభోజన సౌకర్యముకేర్పరచి సంభావనలతో వారికి సంతృప్తపరిచిరి ఈసప్తాహమున ముఖ్యముగా బీదలకున్న దానము పేర్కొనదగినది యేడవదినము శ్రీపాండురంగుని వేడదిని గ్రామమంతయు త్రిప్పిరి. ఈసప్తాహమునకు సుమారు రెండు మూడువేల రూపాయలు వ్యయపరుపబడినవి ప్రతిదినము ౫ లేక ౬ వందలజనులకు భోజనములు పెట్టబడుచుండెను,

ఈ సప్తాహము జేసినవారు యీ [illegible] బాగుగా ఉస్మానగంజిలోగల కోమటులు భోజనశాల అధికారిణియగు శ్రీమతి చిర్రి వెంకమ్మగారు [illegible] హోటల్ యీగంజిలో సుమారు ౧౫ సంవత్సరములనుండి నడుపుచున్నయది. ఆపైశ్యమహాశాలలోనను [illegible] పాతురతగల్లివెళ్ళి దర్శించితిని దర్శించినట్లు ప్రతి, ఒపదోసగి [illegible] లోకమంతలన చందాలిమ్మనా జేసి, ధనము [illegible] చేసి యనవరతము నాను కార్య బ్రాహ్మణుల [illegible] జేయుటవలన వారివారి దర్మములమునిచి అండికలబడితే బహువలన పాతకమేకాని పుణ్యమున్నదా" అనుకొనుచున్నా, నా మనసు. కేవలము సేవ చందాలువసూలుచేయను నావిద్యజేసినవృత్తి మగు [illegible] భోజనశాలలవలన వచ్చినలాభమున భాగము గాచి యుంచుకొని యుక్తి సత్కార్యములు చేసి లెన్సెలోనిది జె యుటనాకిష్టము అంటు కతులీవలకన్న దానముజేయుటయే నాకు పాయుము [illegible] భోజనశాలయందును కూడా బీదలకు చాల విద్యాస్థులు సగము ధార్మికతో భోజనము నిచ్చుచున్నాను మిక్కిలిబీదలకు ఉచితముగా అన్నము యిడుటయేగాక పాఠశాలలోయు [illegible] నాకొన్నాళ్ళసాయము కట్టుచున్నాను బీదలయెడ దయా దాక్షిణ్యము లేక దాచినద్రవ్యము మనము ఈ ప్రపంచము [illegible] కట్టుకొని పోవుచున్నామా" అని శాంతముగా తన యుపన్యాసము విరమించెను

యుథార్థముగ తనభోజనశాలనుండెందరో యుచితముగా భోజనము గైకొనువారుగలరు అదిగాక సాధు, ఫకీరులు తమయూరిదన [illegible] లోనకువచ్చి, మతము జేసుకొని చెయునట్టోనబెట్టుకొని భోజనమును కూర్చుండెదరు అమ్మగారు నెమ్మదియగు [illegible] సాధువులకు, ఫకీరులకు, బీదపల్లలకు వస్త్రములను భోజనశాలలో వీరలమిదకసుకుకొంటారినియు మంచి వారినేతపిరచకు వచ్చిన యనియును చెంకమ్మగారికి దక్షిణాంధ్ర మహోద [illegible] చెప్పగును ఈ మెం సౌంధ్ర ప్రాపుకమునకు [illegible] [illegible] దినము భగవద్గీత పారాయణము [illegible] [illegible] మొదలు భగవతియులు [illegible] చెప్పినట్లు ఇట్టి ధార్మిక గుణ సంపన్ను [illegible] స్త్రీరత్నమును మానుట కడియ వాను ప్రపథమము [illegible] శ్రీమతి బరిభ్ది చంద్రమ్మగారి ఆచార్యులు బ్రతి పొలవరము రంగయ్యాగారలు వీరు మతు ద్వేషి, అట్టి జేత ధురీణులట ఇట్టి పరమహ్లాదకరము.

... అనంతచతుర్దశి ఉత్సవము

(ఒకవిలేఖరి)

ఆర్మూరు; శ్రావణ బ॥ ౧౧:—

ఆర్మూరున ... సంఘ, మాణిక్యప్రభు మందిరమున గతసం వత్సరముతీరుగా భజనమండలివారు, స్థానిక ప్రముఖుల సహాయముతో ... జరుగనున్న చతుర్థి ఉత్సవమును అనంతచతుర్దశివరకు చేయ ... చున్నారు.

దోపిళ్లు! దోపిళ్లు!

౧౬ గురువారము రాత్రి సోంపూర్యుపల్లిలో ఇచ్చట ఒకరియింట దోపిడిచేసి సామానులు, బట్టలు దోచుకొని పోయిరి. వారిలో నలుగురు పట్టుపడినారు.

ఉస్మాన్‌నగరంలోకూడ ఒకసాహుకారు గొల్లనిగాండదయ మాటుముఖము మానుకులలో కప్పుకొని ప్రవేశించి యింటివారిని మర్దించి దోచుకొనిపోయిరి.

ఔరంగాబాదులో మాలుఅధికారుల కాన్ఫరెన్సు

ఈ కాన్ఫరెన్సు జరిగినది తహసీల్‌దార్లు మొదలగు మాలుఅధికారులు దీనిలో పాల్గొనిరి దీనిలో సఫాయీ, వైద్యము, ఆరోగ్యము, సహకారసంఘములు, గ్రామములలో దారులు బాగుచేయించుట మొదలగు లోకల్ఫండు విషయములు చర్చింపబడినవి.

పోకలు గ్రామములో ప్లేగు

బీదరుజిల్లా హోమనాబాద తాలూకాలోని పోకలు గ్రామములో ప్లేగు ఆరంభమైనది.

హుమ్నాబాదు వద్దగలున్న యొక గ్రామము నుండి వచ్చిన ఒకరోగి హైదరాబాదు వైద్యశాలలో చనిపోయినాడు.

మిర్యాలగూడెము డివిజను

ఇచ్చటి డివిజను ఆఫీసరు (మాలు) గా పనిచేయుటకై రామచంద్ర నారాయణగారు అను మహమ్మదు తాలూకాదారుగారి నివాదలు మొహమ్మదుగారు నిర్ణయించినారు.

నంద్యాజాల్పల్లి మహాత్మామహావీరు పుస్తకభాండాగారము

ద్వితీయవార్షిక నివేదిక

ఆదాయ వ్యయములు

మొత్తము చందాలవలన ౩౫–౨–౦ ఇందులోనుండి ఖర్చులకు — పత్రికలకు ౧౧–౧–౦, పుస్తకాలకు ౧–౧౨–౦, గ్రంథాలసంబంధమైనవాటికి ౧–౧౪–౦, సామానులకు ౮–౧–౦ ఇతరములు ౨–౧౨–౬

పాలకసభ్యులు

౧. కొండపల్లి రంగారావుగారు, ౨. తాటికొండ వెంకయ్యగారు, ౩ కల్లెం కృష్ణారెడ్డిగారు, ౪ పెల్లూరి వెంకయ్యగారు, ౫ గడిపూడి కోటయ్యగారు, ౬. తిరుపుర పుగివరామయ్యగారు

౩ వసంతర కార్యనిర్వాహకులు

1 కొమరగిరి వెంకటరంగారావుగారు అధ్యక్షుడు, 2. నారసరాజు హనుమంత నర్సింహారావుగారు ఉపాధ్యక్షుడు 3 మంత్రిప్రగడ వెంకటేశ్వరరావుగారు కార్యదర్శి ౪ తెరంటవేశగిరిరావుగారు సహాయకార్యదర్శి, ౫ తోట వెంకయ్యగారు పుస్తకాధ్యక్షుడు

చందాద్రవ్యము పుస్తకాధ్యక్షునివద్ద యుండునటుల తీర్మానించ నయినది

ఇట్లు
కార్యదర్శి

భవానీశంకరభక్త భజనసదానందసమాజం

(ఒకవిలేఖరి)

చందూరు —

శ్రీమద్భవానీశంకర మాఘ॥ ౧౦ నల్లగొండజిల్లాలో చేరిన చందూరుగ్రామంలో శ్రీభవానీశంకర భక్త భజనసదానందసమాజానకు భజనసమాజం ప్రారంభించి, అదిమొదలుకొని ప్రతిసోమవారం, ప్రతిశుక్రవారం భజనబ్రహ్మానందముగా జరుగుచున్నది. మరియు గత శ్రావణబ॥ ౧౦ సోమవారం రోజు, శ్రీయుత పోలా వెంకయ్యగుప్తగారు నూతనగృహ ప్రవేశంలొ శ్రీభవానీ శంకరభక్త భజన సమాజంవారిని సన్మానించి ఫలాహారములొసంగుటలో ప్రసాదం వినియోగపరచి సంతసించినారు.

స్థానిక వార్తలు

మైకముకల్గించు సిగరెట్లు

తోపులబట్టిలో ఉండులక్ష్మయ్య అను వైశ్యుడు సికింద్రాబాదులోని తనస్నేహితుని వద్దికిపోగా, అతడు వానికి ఎంకోట్లు నూరు రూపాయిలిచ్చి తనస్నేహితుడని చెప్పుకొని కళ్ళెరబాబు ఇంటిలో ఉండువానికి యియ్యవలసినదని కోరెను. ఈసంగతి ఒకపరదేశి విని పెట్టి, కేమ్ఫుసీధిలో లక్ష్మయ్య లోకలురైలులో యెక్కుటచూచి తాను ఎక్కెను. ఇద్దరును ఖైరతాబాదు స్టేషనులోదిగిరి పరదేశివాడు లక్ష్మయ్యతో ముచ్చటలారంభించి, చిలుమునిప్పి త్రాగమనెను. లక్ష్మయ్య వద్దనినారాకరించిన మీదట రెండుసిగరెట్లు అందిచ్చి వెలిపోయెను. త్రావుటలక్ష్మయ్య తెలివితప్పి పడిపోగా ఆసొమ్మును ఆ వందకోట్లు మాయమైపోయినవి ఈసిగరెట్ల ప్రభావము వలన లక్ష్మయ్యకు మైకము కలిగినదట!

తుంగభద్ర ప్రాజెక్టు సమావేశము

ఈవిషయమున నిజాము, మైసూరు బ్రిటిషు ప్రభుత్వముల ప్రతినిధులు సెప్టెంబరు నెల నడుమ బెంగుళూరులో సమావేశమగుటకు నిర్ణయమైయుండెను. కాని కొన్ని కారణముల వలన అది అక్టోబరు నెలవరకు ఆపివేయ బడినది.

సికిందరాబాదు భజనమందిర విషయము

ఈమందిరమును కడిగొట్టెగూడవద్దనిగూర్చి ప్రజలాందోళనము చేసియుండిరికదా, ఇప్పుడీవిషయమును టౌను ఇంప్రూవ్మెంటు (నగరాభివృద్ధి) శాఖవారు కంటోన్మెంటు వారికి పరిష్కారము చేయుటకై అప్పగించినారు.

నగరములో గాంధీ జన్మోత్సవమున కేర్పాట్లు

హైదరాబాదులోని హరిజన సేవాసంఘము వారు ఒకవ జన్మోత్సవ సందర్భమున ౨౦ సెప్టెంబరు నుండి ౨ అక్టోబరువరకు ఉత్సవము నర్పాటుచేసినారు. కార్యక్రమమిది (౧) హరిజనులవీధులలో భజనలు, యిచ్చటిదీపము ద్వారా మద్యపాన నిరసన ప్రబంధము, ఆరోగ్యమును ప్రచారముచేయుట, హరిజనుల పిల్లలకు స్నానాలు చేయించి మిఠాయీల పంచిపెట్టుట, (౨) హరిజనుల యభివృద్ధికొరకు చందాలు వసూలుచేయుట, (౩) ఖద్దరుయింట్లకు కొనిపోయి విక్రయించుట (౪) వారముచివరన బహిరంగసభ, దీనివివరములు యుండు తెలుపబడును ఈయుత్సవకార్యముననందు పాల్గొనువారు ,,హరిజనసేవక సంఘము, నాంపల్లి స్టేషను రోడ్డు'' అను వారికి ౨౦ సెప్టెంబరులోపుగా తెలుపవలయును.

జర్మను తెరపై మదరసా నిజామియాకు జర్మనీయుని ప్రశంస

నగరములోని ఈమదరసాయొక్క అరువదవ వార్షికోత్సవ సందర్భమున జర్మనీదేశమందలి మిస్టర్ సాలెం ఈమదరసానుగురించి విని మెచ్చుకొని ఉత్సాహపూర్వకమగు సందేశమును పంపెనట.

నగరములో, బెంగుళూరు విద్యార్థులు

బెంగుళూరు [మైసూరు రాజ్యము] లోని ఇంజనీరింగు కలాశాల విద్యార్థులయొక్క జట్టు నాంపల్లి సరాలో వచ్చి విడిదిచేసినారు. ఉస్మానుసాగరము మొదలైన మనోజ్ఞదృశ్యములు చూచుట వారియుద్దేశము.

సర్ అక్బరు హైదరిగారికి ఆరోగ్యము కుదురుట

పూనాకునుండి వచ్చినతరువాత జబ్బుపడెను. వీరి ఆరోగ్యము బాగుపడినది.

ఉర్దూ క్రొత్త టైపును పర్షియా దేశములో ప్రదర్శించుటు

ఈపనికొరకు నిర్వహణమునకై మన ప్రభుత్వమువారు అబ్దుల్ కరీంసాహెబ్ అనువారిని పర్షియాకు పంపుచున్నారు, ఫిర్దౌసి సహస్రసంవత్సరోత్సవము సందర్భమున వీటిని ప్రదర్శింపబడునట.

మెకెన్జిగారికి స్వాగతము

౧౨ అక్టోబరు ఉదయమున ౯గం. మిస్టర్ మెకెన్జి ఎం ఏ. [ఆక్సఫర్డు], బి.యస్సి [లండన్], ఏ. ఆర్.సి. యస్సి. [లండను], వీరు ఐ.యి.యస్. ఇగారు సికింద్రాబాదు స్టేషనులోదిగిరి విశ్వవిద్యాలయాధికారులు మున్నగు ప్రముఖులు వారికిస్వాగతమిచ్చిరి వీరు ప్రావిన్సు చాన్సెలరు ఉస్మానియా యూనివర్సిటీగా మన ప్రభుత్వమువారిచేత నియోగింపబడియున్నారను సంగతి పాఠకులెరిగినదే. యున్నారు అవారే వీరు ఉద్యోగమును చార్జి తీసికొనిన ప్రభుత్వమువారి అతిథి గృహమున నుండురు.

ఉస్మానియా విశ్వవిద్యాలయాధికారులుగవచ్చిన వీరు ప్రధానమంత్రిగారిని దర్శించిరి ౧౩ అక్టోబరు వారు భోనగిరి వెళ్లి అధికారుల స్వాగతము పొందిరి.

అలంఅలీఖాన్ సాహెబ్ చార్జి పుచ్చుకొనుట

వీరు ఇన్స్పెక్టరు జనరలు (న్యాయశాఖ) యొక్క ఉద్యోగపుచార్జి పుచ్చుకొని మునుపటి దీవానిబల్దా తనక్కచేసిరి.

ఉస్మానియా విశ్వవిద్యాలయ రిజిస్ట్రారు

౨౫ అక్టోబరు నుండి వీరికార్యాలయము ఆడ్మినిస్ట్రేటు లోని క్రొత్తమందిరమునకు మార్చబడును, యూనివర్సిటీ కౌన్సిలుకూడ ఈనెలయొక్క తుదివారమున అచ్చటికిమార్చబడగలదు.

క్రికెటు టూర్నమెంటు

వచ్చుటకు మొదటివారములో ఏటేటల పోటీ ఆరంభమగును బొంబాయినిజయనగరముల జట్టులు రాగలవట.

సహీఫా టప్పాఖానా దొంగ బొంబాయిలో చిక్కుట

సహీఫా టప్పాఖానా ముషి అబ్దుల్ అజీజ్ పైన ఈ నేరము ఆరోపింపబడినది. ఇతడు బొంబాయిలో పట్టుపడినాడు.

గాఫ్ [నాయబు కొత్వాలు] గారికి విందు

శ్రీయుత యస్ యస్ రెడ్డిగారికి మాయగా కొత్వాలు బల్లాలోనికి వచ్చిన గాఫ్‌గారికి ౫ అక్టోబరు నాడు పోలీసు క్వార్టరు ఆఫీసులో విందు జరిగినది.

ఉస్మానియా పట్టభద్రుల సమావేశము తారీఖు

ఈ రెండవ సమావేశము, ౧౨ తారీఖులలో హైదరాబాదు నగరములో జరుగును.

శాసనసభ ఎన్నికలలో వకీళ్ల ప్రతినిధులు

వకీళ్ల తరుపున అభ్యర్థులు రెండు నామినీలుగా వున్నారు:

(౧) శ్రీయుత వినాయకరావు బారిస్టరుగారు మా. అబ్దుల్ వాహిదుసాహెబ్

(౨) శ్రీయుత గణపతిలాయనగారు మా అక్బరలీఖాన్ బారిస్టరు

మూసీనది వరదలలో ౨ గురు కొట్టుకొనిపోవుట

ఆత్రాఫుబల్దా జిల్లా ఒక గ్రామములో వరదలలో ౨ మనుష్యులు కొట్టుకొనిపోయిరి

ఉస్మానియా ... ద్యాలయము

దీనికి క్రొత్తగా ... ఈ కార్యాలయము ..., ౯ ... బీర్ లోబడి ... ముస్లిం విగురుతకు ...
8. ... 11 ప్రావెన్సు చాన్సెల 12 రములో నుండును 13 ... 14 నిజాంప్రభు 15 ...ము
... రజిస్ట్రారు ... ఈ ... ఇతరకోలాలు ... ప్రభువర్యుని విద్యాప్రియ ... ౨ నవంబరు ... శ్రీమానుడు అంగీకరించబడినది ... తరువాత ... ౨౫౩ మందిపు ...

అబిద్ షాపు మడిగెవద్ద శవము

మ్రదాసీయుడు హిందువుగా కనుపడుచుండిన యొకని శవము అబిదుషాపువద్ద యొక మడిగెవద్ద కనుపడినది. పోలీసు వారు విచారణ చేయుచున్నారు

పోలీసులు పాతశవమును త్రవ్వి ఎత్తుట

కుమారు పెలపది హేను దినముల క్రింద భూస్థాపితము చేయబడిన యొక శవము గోరీలస్థలములో త్రవ్వి యెత్తబడినది కొందరి దరఖాస్తులు పోలీసువారికి అందినందున [illegible] ఈశవము రసాయనిక పరిశోధనకు పద్దికి ంపబడినది

సికింద్రాబాదు అబ్కారి అమానీపద్ధతి

ఇక్కడి అబ్కారి దుకాణములను అమానిపద్ధతిమీద హరాజా చేయనున్నారని తెలియుచున్నది.

విశ్వేశ్వరనాథగారి పటము బహిరంగపరచుట

మన పురపాలక సంఘమువారిచ్చిన గౌరవము

రాజాబహద్దరు విశ్వేశ్వరనాథు బి ఏ ఎల్ ఎల్ బి, న్యాయమూర్తి (హైకోర్టుజడ్జి) గారు పురపాలక సంఘమునకై చేసిన సేవకై వారిపటము సంఘమందిరమున బహిర్గతమొనర్చుటకు గాను సభ ౭ అక్టోబరు నాడు సాయంత్రము ౫ గంటలకే సమావేశమైనది గొప్పవారందరు వచ్చిరి ఉపాధ్యక్షులగు శ్రీయుత పింగిలి వేంకట రామారెడ్డిగారు రాజా బహద్దరుగారి సేవను ప్రశంసించుచు పుష్పహారము సమర్పించి తరువాత నవాబు మెహదియార్జంగు బహదరు పురపాలక సంఘాధ్యక్షుడు, రాజకీయశాఖా మంత్రిగారు కూడ రాజాబహదరుగారు చేసిన మహోపకార్యముల ప్రశంసించి వారి పటమును బహిర్గత మొనర్చిరి.

పురపాలక సంఘమునకిచ్చు ౫ లక్షలలో ఒకలక్ష కోత

నాజముగా పనిచేయుచుండిన మెహదీ అలీఖా జలు వారు ౧ తారీఖునుండి ఆపని వదలుకొని పురాలంకరణ సంఘము [తిరాయిష్ బల్దా]లోనే పూర్తిగా పనిచేసెదరు

౧ ఇదివరకు ప్రభుత్వమునుండి పురపాలక సంఘమునకు సంవత్సరమునకు ౫ లక్షల రూపాయిలు సహాయముగా దొరకుచుండెను దానిలో ౧ లక్ష తగ్గించబడినది ఈతగ్గింపు కూడదని ఒక రాయబారము ప్రభుత్వమువారివద్దకు వెళ్లనున్నది

౨ శ్రీయుత పింగిలి వెంకట రామారెడ్డిగారి పటము బహిర్గతముచేయుచు ఆ సందర్భమున విందు జరుపవలయునని తీర్మానించినారు. పటమునకగు వ్యయమును శ్రీవామన నాయకుగారు భరించెదరట

౪ మెహదీ అలి ఖాజలుగారు పనివదలుకొనెదరు కనుక వారి గౌరవార్థము ఒకవిందు జరుపబడుటకు తీర్మానించబడినది.

ఉరిపోసికొని చచ్చుట

ఉస్మానియా వైద్యశాలలో హట్ వాటరు (వేడినీటి) బాయిలరువద్ద ఉద్యోగములో నుంచబడిన [illegible] ఉరిపోసికొని ౧౧ అక్టోబరు నాడు చనిపోయెను

ఇదే వైద్యశాలలోని బంగలామీదినుండి యొకరోగి క్రిందపడెను. [illegible] దెబ్బలు తగిలినవని [illegible] సేపటి తరువాత పిచ్చిలక్షణములు కానవచ్చినవి

ప్రభు జన్మోత్సవ బిరుదములు

[illegible] ప్రభువుగారి [illegible] బహుమానముల [illegible] ఈక్రిందివారికి [illegible] లభించినవని [illegible]

౧ వరంగలు [illegible] సూబేదారు [illegible]

గ్రంథాలయ గ్రంథ

ప్రభువుగారి [illegible] కమిటీ [illegible]

[illegible]

రాకపోకలు

మాల్గుజారి కార్యదర్శిగారగు [illegible] ఢాకా నుండి తిరిగివచ్చిరి

మా పనీహుద్దీన్ అడ్వొకేటుగారి కుమారుడు ౧౬ అక్టోబరునాడు సీమకు విద్యార్జనముకొరకు వెళ్లుచున్నాడు

"ఫిర్దోసి" జన్మోత్సవమునకై పద్యాలకు ఆహ్వానములు

ఈ పారసీకకవియొక్క సహస్రవర్ష జన్మోత్సవమునకై ౭ జమాదిఉస్సాని సాయంత్రము ఆదివారము నాడు సాయంత్రము గం ౫-౨౫ వేళ పరియాదేశపు రాజాగారి అతిథిగా డాక్టరు మహమ్మదు నిజాముద్దీన్ సాహెబ్ పి. యచ్. డి బయలుదేరి వెళ్లిరి,

బళ్లారికి పని నేర్చుకొనబోవుట

మహమ్మదు ఫారూఖు బి ఏ [ఎచ్ సి యస్] సభాయిపనులు, మాలువగైరా పనులు నేర్చుకొనుటకై బళ్లారికి వెళ్లుచున్నారు

విమానచోదనాభ్యాసమునకై ప్రభుత్వమిచ్చిన అప్పు

ప్రభుత్వమువారు రామరావు శంకరరావు మున్సబుదారుగారికి ౧ వేల రూపాయల అప్పును సీమలో ఈ విద్య నేర్చుకొనుటకై మహమ్మద ప్రభువుగారి ఆజ్ఞననుసరించి యిచ్చిరి. ఇదేవిధముగ సాబరుఅలీశాకు విద్యనేర్చుకొనుటకుగాను [illegible] పౌండ్లు ౧౧ షిల్లింగుల కె పెన్సులు అప్పుయిచ్చిరి ఇదియు మహమ్మద ప్రభువుగారిఆజ్ఞయే

యూరపువిద్యార్థి వేతనము

ఈ సంవత్సరము ఇట్టివి మూడు ఇవ్వబడెను వీనిలో ౨ అబ్దుల్ మొహమ్మదుఖాన్, రహమతుల్లాఖాను అనువారికి ఇజిప్టుదేశములో చదువుకొనుటకును, ఫజలిహక్కు అను వారికి యూరపులో చదువుకొనుటకును మనప్రభుత్వమువారు యిచ్చిరి.

ఎస్టేటు తిరిగిఇచ్చుట

ఉమద్గాఎస్టేటు తిరిగి జాగీరుదారునకు ఇయ్యబడినది

రాజాధనరాజగిర్జిగోస్వామి

మహమ్మదీయవిద్యామహాసభలో వీరు హిందూ మహమ్మదీయ మైత్రినిగూర్చి ఉపన్యసించిరి

డాక్టరు సావర్కరు గారి ఉపన్యాసము

గణపతి యుత్సవమునాడు వీరు రామమందిరము (శాలిబండ) లో ఉపన్యసించిరి వీరు విఖ్యాతులగు వినాయక దామోదరసావర్కరుగారి సోదరులు

భూకంపనిధి ప్రదర్శనములో రాకుమారి దురెషహవారు

మనయువరాజుగారి భార్యయగు నిమి మహబూబియా బాలికాపాఠశాలలో జరిగిన వాద్య ప్రదర్శనమునకు ౭ అక్టోబరునాడు దయచేసెను [illegible] భూకంపనిధికి యియ్యబడెను

అమీనుజంగుబహద్దరు సౌక్యటుదళపరీక్షణము,

వీరు ౭ అక్టోబరునాడు సాలారునాయక్ దళముయొక్క విన్యాసమును పరిశీలించిరి

కాయస్థుల జన్మాష్టమి ఉత్సవము జరుపుట

హైదరాబాదులోని కాయస్థమహాజనసంఘం వారు ఈయుత్సవము [illegible] శ్రీకృష్ణుని జననముగూర్చిన ఉపన్యాసములు జరిగినవి మనోహరములగు గీతములు చదువబడినవి.

ఒక ఉస్మానియా ప్రొఫెసర్ కీర్తిశేషులగుట

ఉస్మానియా విశ్వవిద్యాలయ కాలేజిలో అధ్యాపకులుగానుండిన వీరు ప్రొఫెసర్ రాబ్రదర్ ఖాను గం ౮ బానువాడు చనిపోయిరి. కాలేజికి సెలవు ఇయ్యబడెను

నగరములో గణపత్యుత్సవ

నగరములో ఈ యుత్సవము పలుతావుల జరుపబడినవి ఈ వారమునందంతయు హిందువులకు జాతీయమగు పండుగగానుండి హైదరాబాదు కళకళలాడుచుండినది.

౧౧ అక్టోబరునాడు నగరమునందు గణపతియుత్సవములు సమాప్తమై విసర్జనములు పలుతావులజరిగెను. భాజాభజంత్రీలయొక్కయు, మేళాలయొక్కయు వైభవము గొప్పగా ప్రదర్శితమగుచుండెను.

పత్రికాసంపాదకుల సంఘ ప్రథమసమావేశము

హైదరాబాదులోని ఈ సంఘముయొక్క మొదటి సమావేశము ౧౦ అక్టోబరునాడు సాయంత్రం ఐదుగంటలకు, "మనూస" పత్రికాకార్యాలయములో జరిగినది మిస్టర్ పిక్తాలుగారితో "పత్రికారచన" అను విషయమున ఉపన్యాసమిప్పింపవలయుననియు రహబరెదక్కన్ సంపాదకుడు ఈ సంఘమునకు కోశాధిపతిగా నుండవలయుననియు, సంఘ నియమములగూర్చియు సభాసదత్వముగూర్చియు ప్రతులు పంచిపెట్టబడినవి

నవాబుఫఖ్రుల్ముల్క్ బహదరు

వీరికి ఉపచారముచేయుటకై బొంబాయిలో ఇప్పుడు నివసించుచున్న జర్మనిదేశపు డాక్టరు [illegible] దినమునకు [illegible] రూపాయలు ఇచ్చుపద్ధతిన పిలుపించినారు. వీరు సోమాజిగూడెములోని "ఆరంమంజిల్" మందిరమున విడిదిచేసినారు

(తర్వాత చేరినవార్త)

వీరు దురదృష్టవశమున అక్టోబరు ౧౪ తారీఖున చనిపోయిరి. వారి గౌరవార్థమై సాంకి పాఠశాలలు ప్రభుత్వ గ్రంథాలయము మూయబడినవి

శ్రీరాణీగారి ప్రయాణము ఆగుట

మహమ్మద [illegible] రాణీగారి ఔరంగాబాదు ప్రయాణము ప్రస్తుతము ఆగినది

పురాతనపు కట్టడములు పక్కయిండ్లు కట్టువిషయము

పూర్వకాలపు చారిత్రకచిహ్నములకు సమీపమున క్రొత్తవాలుగాని క్రొత్తయిండ్లుగాని కట్టుటకు సెలవు [illegible] శాఖ (ఆసారె ఖదీము) నాజముగారితో ఆలోచించకుండ యియ్యగూడదని ప్రభుత్వమువారు ఆజ్ఞాపించినారు

నేరము మోపుట

ఇంజనీరింగు కాలేజిలో ౧౫ వేల రూపాయలు అపహరించినందుకు [illegible] నేరముస్థాపింపబడినది (ఫర్దజారుం వినిపింపబడినది.)

ఉద్యోగ విషయములు

మెదకు సూబేదారుగు మిస్టర్ హాజ్లీగారి ఉద్యోగకాలము మరి మూడుమాసముల వరకు పొడిగించబడినది

ప్రభుత్వమువారి ఖానూను శాఖకొరకు అండరు సెక్రటరీ [సహాయ కార్యదర్శి] గాపని చేయుటకు సలాహుద్దీను అనువారు నియోగింపబడిరి

మహబూబాబాదు క్లబ్బులో మనస్పర్థలు

వరంగల్లు సూబేదారు సమాధానపరచుట

వరంగల్లు జిల్లాలోని మానుకోట [మహబూబాబాదు] లోని క్లబ్బులో మొన్నటగారు అధికారులకు మనస్పర్థ ఏర్పడి కొందరు సభ్యత్వమును వదలుకొనిరి వరంగల్లు సూబేదారుగారచ్చటికివచ్చి వారికి హితబోధచేసి సమాధానపరచిరి

[illegible]మాన నివేదిక

౩ ఆబాన్ ౧౩౪౩ ఫ. తో అంతమగువారము

[illegible] — పైచెప్పినవారములో వర్షము కొన్నిచోట్ల తేలికగాను, మరికొన్నిచోట్ల మధ్యరకముగాను కురిసెను. నిజాంరాష్ట్రము మొత్తమునుబట్టి జిల్లా ఒకటింటికి సరాసరి ౦.౭౮ అంగుళములు కురిసెను. ఆదిలాబాదు జిల్లాలోని రాజూరాలో అన్నిచోట్లలోకంటె మిక్కిలి యెక్కువవర్షము, అనగా, ౫.౯౨ అంగుళములు కురిసెను రాయచూరు జిల్లాలోని గంగావతిలో అన్నిచోట్లలోకంటె మిక్కిలి తక్కువ, అనగా ౦.౦౨ అంగుళములు కురిసెను.

పైరు.—ఖరీఫు పైరు కలుపుదీయబడుచున్నవి కరీంనగరు, మెదకు జిల్లాలలో కొన్నిచోట్లలోను ఔరంగాబాదు, నాందేడు, బీదరుజిల్లాలలో అక్కడక్కడను వర్షము ఎక్కువగుటచే పైరునష్టమగుచున్నది. రాయచూరు జిల్లాలోని కొన్నిచోట్లలో తేమలేనందువలన పైరుకు నష్టము కలుగుచున్నది గుల్బర్గా, రాయచూరులలో వర్షము కావలసియున్నది

రబీపైరకు విత్తుటయు [illegible] నాటుటయు జరుగుచున్నవి. మెదకుజిల్లాలో కొన్నిచోట్లలో రబీపైరకు తెగులుపట్టియున్నది.

రబ్బీభూములు సిద్ధముచేయబడుచున్నవి కొన్నిచోట్ల విత్తుటయు జరుగుచున్నది.

గడ్డి, మేత.—సమృద్ధిగా లభించుచున్నది. ౧౨ జిల్లాలలో పశువ్యాధి ప్రబలియున్నది

ధాన్యములధరలు — ముందు చెప్పిన వారములో గోధుమ, బియ్యములధరలు రూ ౧కి ౮౻ శేర్ల లెక్కను. జొన్నల ధర రూ౧కి ౧౪౻ శేర్ల లెక్కను ఎక్కువగా నుండెను

నగరములోనికి దిగుమతులు

౧౩౪౩ ఫ మెహరు నెలలో

పైచెప్పినకాలములో హైదరాబాదు నగరములోనికిని సికింద్రాబాదు కంటోన్మెంటులోనికిని నిజాంరాష్ట్రములోనుండియు తక్కినయిండియానుండియు ప్రదేశములనుండియు దిగుమతిచేయబడిన భోజనపదార్థముల లెక్కలను పట్టాలలో స్టాటిస్టిక్సు శాఖవారు తెలియపరచినారు. ముఖ్యమైన విషయములు క్రింద తెలుపబడుచున్నవి —

ధాన్యములపేర్లు	నిజాంరాష్ట్రము	తక్కినయిండియానుండి
గోధుమలు	౨౫౪౧	౮౩౩
గోధుమపిండి	౦	౨౩౬౧౦
పప్పు	౦	౨౩౯౦
బియ్యము	౧౪౪౭౯	౩౨౮౯౯
జొన్నలు	౧౨౫౫౧౯	౧౨౯౬౩౫౦
సజ్జలు	౭౦౭౦౫	౪౫
రాగులు	౩౫	౦
మినుములు	౩౬౩	౧
ఉలవలు	౫౩౦	౧౭
ప్రత్తి	౧౦ బేళ్లు	౦
నెయ్యి	౪౫౫	౩౫౯౯
తేయాకు	౩౫	౨౦౭౦
చక్కెర	౨౧౧౦	౨౭౬౦

ఇండ్లపన్నుల హెచ్చింపు

నగరములోని యిండ్లవిలువపైన ఇదివరకు నూటికి అయిదుచొప్పున పురపాలకసంఘమువారు పన్ను తీసుకొనుచుండిరి. ఇటీవల ప్రభుత్వసభవారు ఈపన్నుపైన నూటికి రెండున్నర చొప్పున హెచ్చింపవలసినదిగా సూచించినందున ఆసూచన ప్రభువుగారు అంగీకరించిరి. కనుక ఇకముందు ఇండ్లమీద నూటికియేడున్నరచొప్పునను కన్సర్వెన్సిపన్ను నూటికి అర్ధరూపాయ చొప్పునను వసూలుచేయబడును. అని జరిదాలో ప్రకటింపబడినది.

నిజాంరాష్ట్రమునుండి వెడలగొట్టబడినవారు

పట్యాలా సంస్థాన నివాసులు [illegible] అనుచరుడు ఢిల్లీవాస్తవ్యులగు ముగ్గురు షనాయుల్లా హాఫిజా [illegible] అబ్దుల్లా అనువారు హైదరాబాదునుండి వెడలగొట్టబడిరి వీరు హైదరాబాదులో [illegible] ప్రవృత్తియం దుండిరి

వీరిలో హాఫీజాకీను [illegible] కుట్రకేసు సంబంధి ప్రధానముదాయకు [illegible] చాప్కలను [illegible] యున్నారు.

[illegible] నిర్బంధించి సూచను [illegible] నిజాం రాష్ట్రమునుండి వెడలగొట్టబడిరి

క్రీ. శే. నవాబుషంషుల్ ముల్కుగారి జీవితచరిత్ర

౧౪ ఆబాన్ నాడు మరణించిన వీరు సుమారు ౭౭ సంవత్సరముల [illegible] నవాబులలో [illegible] చాల [illegible] వీరి [illegible] చాల వైభవముతో [illegible] ముచేయబడెను వీరు కొంతకాలము క్రిందనే తమసమాధి సిద్ధముచేయించుకొని యుండిరి. దానిలో ప్రతిసంవత్సరము కస్తూరము మొదలగు పరిమళద్రవ్యములు వేయుచుండిరి.

వీరు గొప్పపదవులయందుండిరి ఆకాలమున విద్యాధికారుల [illegible] వీరిసహాయముల గొప్ప పదవులందున్నారు ఒకరు [illegible] సూబేదారుగారు వీరిఏస్టేటు సుమారు ౫ లక్షల రూపాయలకలది వీరుమన శ్రీ శ్రీ నవాబ్ నిజాం మీర్ [illegible] బాద్షాహి గారి సోదరులు ఒకసంవత్సరముకాలములోనే ఇదువురు [illegible]. మన ప్రభువుగారు [illegible] వెళ్లియుండిరి [illegible] సెలవు [illegible] ప్రధానమంత్రిగారు [illegible] గొప్పవారలు [illegible] నగరములో గొప్పగొప్ప ప్రభుత్వకార్యాలయములు మూయబడినవి, పాఠశాలలు కొన్ని యాయబడినవి.

క్రొత్తకోత్వాలుగారి క్రొత్తకట్టుదిట్టములు

మన క్రొత్తకోత్వాలుగారు నగరములోని జనులరాకపోకలవిషయమునను వారిప్రాణమానరక్షణమువిషయమునను క్రొత్తకట్టుదిట్టములు చేయుచున్నారు

నిజామతు [illegible] ఎత్తివేయబడుట

[illegible] సంబంధమగు ఈ కార్యాలయము ఎత్తివేయబడినది యిందు ప్రస్తుతవ్యవహారము నాజమతీ [illegible] కు చేర జూపబడుచున్నవి

వకాలతు పరీక్షలు, దరఖాస్తుగడువు

౨౦ [illegible] ఆరంభముగానున్న పరీక్షలు [illegible] సంవత్సరము [illegible] వకాలతుపరీక్షలు ౧ [illegible] దరఖాస్తులు [illegible]

కాంతోజీ జగ్గేశ్వరరావు హత్యవిచారణ

[illegible] మంది [illegible] సాక్షులు కలరు. స్పెషల్ మాజిస్ట్రేటు న్యాయస్థానములో విచారణ జరుగుచున్నది

నిజాం రాష్ట్రమందు ధరలు

౧౩౪౩ ఫసలీ మెహరు నెల మొదటి పక్షములో నిజాం రాష్ట్రమందు నగరములోను, వివిధ జిల్లాలలోను ధాన్యాములధర లెట్లుండెనో క్రింది పట్టికవలన తెలియనగును. హాలీ సిక్కా రూపాయ ౧ కి ఎన్ని శేర్లు, చటాకులు ఉండెనో తెలుపబడినవి.

జిల్లాలు	మొరటురకపు బియ్యము	మొదటిరకపు బియ్యము	రెండవరకపు బియ్యము	గోధుమలు	జొన్నలు	సజ్జలు	రాగులు	మొక్కజొన్నలు	ఉలవలు	ఉప్పు
హైదరాబాదు నగరము	9- 0	.....	...	9- 0	12- 0	12- 0	...	...	10- 0	9- 0
వరంగల్లు	9- 7	19- 9	21- 5	6-12	17- 0	17- 5		15- 12	9- 8	9- 2
కరీంనగరు	10- 3	19- 9	21-10	8- 3	13-15	.....	...	13- 11	12- 1	8-13
ఆదిలాబాదు	9- 1	19- 5	22- 9	7- 9	17- 3	.....	...	14- 10	13- 12	7-12
మెదకు	9- 9	17-11	20- 4	9- 7	12- 3	14- 0	..	10- 0	10- 10	8-11
నిజామాబాదు	10- 7	17-12	19- 1	9- 0	13- 1	....	.	[illegible]	12- 2	8-12
మహబూబునగరు	9- 3	20-15	23- 0	6-13	14-15	14-11	21-10	...	8- 6	7- 8
నల్గొండ	10- 1	22- 0	24- 8	6-14	17- 5	17- 7	....	[illegible]	11- 6	9- [illegible]
ఔరంగాబాదు	7- 9	......	...	10-10	16- 6	13- 1	4- 0	[illegible]	12- 0	9- 4
బీడు	7- 0	.....	15- 0	9- 6	17- 8	13-11	..	[illegible]	12- 2	8- 9
నాందేడు	8- 2	18-11	17- 0	9- 3	12-11	11- 0	...	[illegible]	11- 9	7-15
పర్భణి	7-15	......	19- 4	9- 9	15- 7	10- 0	...	[illegible]	12-10	9- 2
గుల్బర్గా	7- 8	20- 0	15-11	8- 0	15- 5	12- 7	20- 0	[illegible]	[illegible]- 1	8- 7
ఉస్మానాబాదు	7-13	......	...	9-15	14-13	13- 5	...	[illegible]	[illegible]-13	8-15
రాయచూరు	6- 2	14- 3	16- 4	7- 9	13- 9	13- 0	...	[illegible]	[illegible]- 8	[illegible]- 8
బీదరు	8- 8	10- 0	15- 0	10- 6	13- 7	15- 2	...	[illegible]		8- 7

గోలకొండ పత్రిక
[illegible]
[illegible]

నవాబు అమీర్‌జంగుగారు ఇచ్చిన సందేశము

మొన్న రెడ్డిహాస్టలులో యువకవిద్యార్థి సంఘపు వార్షికోత్సవమున నవాబు సర్ అమీర్ జంగు బహద్దరుగారు కొన్ని చిరస్మరణీయములైన విషయములను సెలవిచ్చిరి. హైద్రాబాదు రాజ్యములోని యుద్యోగులలో మన నవాబుగారివంటి వృద్ధులు, జ్ఞానులు, ప్రభుభక్తి పరాయణులు, విశ్వాసపాత్రులు, పరోపకారులు, దేశక్షేమ ప్రయత్నపరులు, సత్యవాక్య రతులు, నింకొక్కరు మించినవారులేరని చెప్పవచ్చును. వారీరాజ్యములో నుద్యోగముచేయబట్టి ౪౦ ఏండ్లు అయినందున ఈరాష్ట్రీయులే యైపోయినారు.

వారు చాల అనుభవశాలురు కావున వారుచెప్పిన వాక్యములకు చాలవిలువయుండి తీరును. ఇదివరలో రెడ్డిసంఘమునుగురించి, రెడ్లనుగురించి సుప్రసిద్ధులగు నిద్దరు మహాపురుషులు తమయభిప్రాయమును వెల్లడించిరి. మహారాజా సర్ కిషన్ ప్రసాదుగారివంటివారే రెడ్లను, వారి రాజభక్తిని, వారి రాష్ట్రసేవను వారి విశ్వాసపాత్రతనుగురించి గొప్పగా మెచ్చుకొనినారనిన నింకేమిచెప్పవలెను. హజరత్ ఖాజాహసన్ నిజామీగారిని సంతోషపెట్టుట సుభమైన పనికాదు. వారు చాలఅనుభవము గలవారు. తమకేదైన చెప్పిన దాని సత్యాసత్యముల పూర్తిగా విమర్శించువరకు వదలరు. అదేవిధముగా వారికి రెడ్డిహాస్టలును గురించి కొందరు ఈర్ష్యాపరులు లేనిపోని యపోహములు కల్పించిరనియు, అందుచేత వారు రెడ్డిహాస్టలునుజూచి [illegible] రనియు, చూచుటలో మాములుగా చూడలేదనియు, వాయిఖానాలు ముదలుకొని స్నానముగదులు, తాలీమ్‌ఖానా, [illegible] నెలకొట్టేండ్లు, అల్మారీలు, మూలమూలలను [illegible] కంటికెదురుగ [illegible] చి పరీక్షించినారనియు, అట్టి పరీక్షయైనతర్వాత తనకుచెప్పిన వార్తలన్నియు నబద్ధములని కనబడినవనియు [illegible] సెలవిచ్చినది యిదివరకే మేము వ్రాసియుం[illegible]

ఈదెడవ నవాబు సర్ [illegible] జంగుగారు చెప్పిన యుక్తిని వాక్యములు [illegible] ములలో వ్రాసియుంచుకొందుము.

[illegible]

హి. ఘ. వ. నిజాం ప్రభువర్యుల నిషన్నానులు

ఫర్మాను ౧

తా॥ ౪ జమాదిస్సాని ౧౩౫౩ హిజ్రి
[౧౯ అబాన్ ౧౩౪౩ ఫ.]
[ప్రధానమంత్రిగారి ఉపోద్ఘాతము]

ఈ ప్రత్యేక ఫర్మానును ప్రకటించుటలో [illegible] నా కిట్టి విషయమును [illegible] తోచుచున్నది.

గడచిన కొన్ని దినము [illegible] ప్రభువుగారు „ఆహా తెలియుతు" అ [illegible] ప్రచురించిన పద్యములను [illegible] సంశయించుచున్నట్లు నాకు తెలియవచ్చినది. అట్టివారి సంశయములను నాకు [illegible] కొలగించుచు; పూర్వపు నిజాము ప్రభువుగారి యొక్కయు ఇప్పటి ప్రభువుగారి యొక్కయు మతవిషయములను విశ్వాసములలో నాకెట్టి భేదముకనుపడలేదు. కవిత్వము యొక్క [illegible] కవియొక్క భావోన్నత్యమైన వాఖారపడియుండును ఈ విలక్షణము ప్రభువుగారి రచనయందు అత్యధికముగా గలదు. నాతో చెప్పిన కొందరితో నివిధముగాకూడ చెప్పితిని [illegible] ప్రభువుగారి విశ్వాసములకు ఏదేని విషయము అసంబద్ధముగా తలంపబడినచో, అనుకంపీకముగను, జన్మదలనను హిందువైన నేను „ఆహా తెలియుతు" [illegible] ప్రశంసా వచనములరచించుట [illegible] దలచుచుండుటను [illegible] ఏమనుకొనవలెను?

సారాంశమేమనగా ప్రభువుగారు తమ విశ్వాసములను గురించి [illegible] ప్రభువు [illegible] యనుట తప్పు [illegible] ఇదియే ఆసఫీ వంశము యొక్క సంప్రదాయమై యున్నది.

మహారాజా కృష్ణప్రసాదు యమీనుస్సల్తనత్
(దస్కతు) ప్రధానమంత్రి

ఫర్మానుమూలము

నేను [illegible] ప్రకారము [illegible] „ఆహా తెలియుతు" [illegible] ఫర్మాను [illegible]

[illegible] న్నిశాఖలు ఏర్పడినవో అవి మన్నము [illegible]. వివిధమతములలోను కొద్దిమంశములలోను వానిలో పరస్పర తారతమ్యము కనుపడుచుండును. ఈభేదము నేటినుండికాదు పదమూడువందల సంవత్సరములనుండి గోచరమగుచున్నది. అయినను సవరణలలోను కొద్దియంశములలోను భేదములుం[illegible]

బడినప్పుడు విశ్వాసపాత్రత్వమును, తెలివియు అధికముగా వారియందు [illegible] తనికి అతనిపని చక్కగా తెలిసియుండును. అతడు [illegible] యితరులకు తృప్తికలుగునట్లు [illegible] విశ్వాసబుద్ధితో చేయును"

రెడ్లవిషయమును వీరు చెప్పినదంతయు సత్యమే. నిజమైన ముల్కీలెవరన్న రెడ్లే. నిజముగా అందరికన్న హెచ్చుపన్నెవరు చెల్లించుచున్న రెడ్లే. రాజ్యమునకు వెన్నెముక (back-bone) ఎవరన్న రెడ్లే. ఈరాజ్యమునకు నేటివరకు ప్రాణములెవరన్న రెడ్లే శ్రీ ప్రభువు గారికి సామంతులైన రాజులు, జాగీర్దారులలో ముఖ్యులెవరన్న రెడ్లే.

అయినను, సర్కారీఉద్యోగములందు చాల తక్కువగా నుండువారెవరన్న అదియు రెడ్లేయని చెప్పవలసివచ్చుటయే విధివైపరీత్యము.

—

డినను మతము యొక్క మూలతత్వమును అవి గాల్చజాలవు. ఇట్టిస్థితిలో ప్రతిమానవుడును తన సామాన్యబుద్ధి చేతను ప్రేరేపింపబడునో [illegible] మతధర్మములను [illegible] తనకు యుక్తమని తోచిన ప్రకారము [illegible] ఇంతేకాదు, మానవుడు తన స్వంతవిశ్వాసములను [illegible] ఇదియుకాక [illegible] పిల్లల ఆటగా దానిని [illegible] కలవి పవిత్రము [illegible] చేస్తున్నది (ఎవ్విసనవబు ... ...)

దీనిని ఆగామి [illegible] జరీదాలో ప్రకటించవలెను

[ప్రభువుగారి దస్కతు]

౨ వ ఫర్మాను
౫ జమాదిస్సాని ౧౩౫౩ హిజ్రి
[౧౦ అబాన్ ౧౩౪౩ ఫ.]
(మూలము)

తా. ఆలీనకీసా॥ దరఖాస్తుపైన కొన్ని మాసములక్రిందనేను జాఫరీ మసీదు విషయమై విచారణచేయుటకు ఒక కమిటీ ఏర్పాటు చేసియుంటిని. [illegible] నాకు కొన్ని మార్గములవలన తెలిసినది కనుక కొన్ని సంగతులవ్రాసి ఈ సమస్యను వివరణపరచుట అవసరమని తలచుచున్నాను. యేమనగా, కమిషను వారు విచారణ చేయుటకైన ఆంతరములన్నిటిని గడిపి స్వతంత్రముగ [illegible] కొన్నిటిలో [illegible] సమస్యను [illegible] ఈరాజ్యము న్యాయపాలనమునకు [illegible]

దీనిని ఆగామి [illegible] జరీదాలో ప్రకటించవలెను.

(ప్రభువుగారి దస్కతు)

ఆర్థికశాఖనుండి యాజ్ఞ
నెం. [illegible] తేది [illegible] ౧౩౪౩ ఫ

[illegible] „మ. ఘ. వ. నిజాంగారి ప్రభుత్వపు సెక్రెటేరియట్ [illegible]

[illegible] „మజ్లిస్ ప్రస్తు కమిటీ"


గోషామహల్ బారాదారిని గూర్చిన ఆజ్ఞ

ప్రభుత్వ [illegible] బిల్డింగు కమిటీవారి క్రింద [illegible]

„మెసానిక్ బిల్డింగు కమిటీవారు గోషామహల్ బారాదారిని [illegible] శుక్రవారమునుండి [illegible] మధ్యాహ్నము [illegible] తెరచియుంచుటకు తీర్మానించినారు.

దేహాంతశిక్షకై ప్రభువాజ్ఞ

నరహత్య చేసినందుకుగాను రయిస్ బిన్ ఎవజూఆను అరబువానికి దేహాంత శిక్ష చేయవలసినదని ప్రభువుగారి ఆజ్ఞయైనది.



ప్లేగునుగూర్చి నివేదిక

౧౩౪౩ ఫ షహరేవరు నెలది

ప్రభుత్వారోగ్యశాఖనుండి వచ్చిన పై నివేదిక నుండి క్రిందివిషయములు తెలియుచున్నవి:—

౧౩౪౩ షహరేవరులో హైదరాబాదు నగరములో గాని, దాని సరిహద్దు గ్రామాలలో గాని, సికింద్రాబాదులో గాని ప్లేగులేనేలేకుండెను. ప్లేగుల్యాబొరేటరిలో ౨౧౯౯౨ ఎలుకలు పరీక్షచేయబడెను. వాటిలోనొకటియు ప్లేగుపురుగులుగలదిగా కనపడలేదు. ౧౩౫౨౮౦ బోనులను ఉపయోగించి ౪౭౨౩౫ ఎలుకలు పట్టబడెను. ౩ యిండ్లను ఫినైలుతో శుద్ధియు, గంధకపుపొగతో కలుగు శుద్ధియు చేయబడెను. ౬౨౧౮ యిండ్లకు గంధకపుపొగ వ్యాపింపచేయబడెను. ౧౧౮౨ యెలుకలకన్నములు పూడ్పబడెను. హైదరాబాదునగరములోకి ౧ ప్లేగుటీకాలుమాత్రమే వేయబడెను. సర్కారు ఆరోగ్యశిబిరములు ఖాళీగానుండెను. ౩ వ్యాధినివారణోపన్యాసములివ్వబడెను.

సరిహద్దులోని ౭౭ గ్రామాలలో ౧౬౨౩ యిండ్లను గంధకపుపొగతో శుద్ధిపరచబడెను. ౫౭౭ ఎలుకల బొందలు పూడ్పబడెను. ౫౦౧౯ క్రొత్త ఎలుకలు పట్టబడెను. ౧౪౧౩ బావులు ఫినైలు మొదలగువాటితో శుద్ధిచేయబడెను.

ఈ నివేదికమాసములో బీదరు, నాందేడు, ఉస్మానాబాదు, గుల్బర్గా, మహబూబునగరు జిల్లాలలో ప్లేగు కొద్దిగా కలయొత్తెను. ఈ జిల్లాలలో మొత్తముపై ౧౦౫ మందికి ప్లేగుతగిలినట్లును, అందులోనుండి ౧౨౦ మంది మరణించినట్లును తెలుపబడినది. జిల్లాలలో ౩౧౭ మందికి టీకాలు వేయబడినవి. సాధ్యమైనతావులలో నెల్ల ప్లేగుగల గ్రామములు ఖాళీచేయబడెను, సివిలుసర్జనులు ప్లేగును అరికట్టు ఉపాయములను ఆచరించుచున్నారు.

మలేరియానుగూర్చి నివేదిక

షహరేవరు ౧౩౪౩

ఈ నివేదనమాసములో హైదరాబాదు నగరమందలి సర్కారు ఆసుపత్రులలోను, డిస్పెన్సరీలలోను మలేరియా వ్యాధికై మొత్తము ౧౮౩౫ మంది చికిత్సచేయబడిరి. ఈ తగ్గుదలకు కారణములు బావులలో మలేరియా బీజములను చేరనియకుండుటయు, స్పెషల్ మలేరియాశాఖవారు మలేరియాను నిరోధించుటకై చేసినయత్నములు నైయున్నవి. అయినను నగరములోని ౧౭౫౮ యిండ్లలోనికి మలేరియా అధికారులు రానియబడకుండుట శోచనీయము.

౫౭ బావులు, సిమెంటుకాన్క్రీటులతో మరల ఉపయోగింప వీలులేనట్లు పూడ్పబడెను. చంచల్గూడ మలక్పేటలలో రెండు క్రొత్తపోలీసు పోస్టులు పెట్టబడెను. బావులు, తొట్లు, మురుగుకాల్వలు అన్నియు ప్యారిస్‌గ్రీను పొడితోను, ఆయిలుతోను బాగుచేయబడెను. ౧౧౦౩౩ చెత్తకుండిలు సామానులు పగులగొట్టబడెను. మూసీలో మలేరియాక్రిములు లేకుండెను. చెరువులన్నియు, యిప్పటివలెనే మలేరియా బీజములనుండి సంరక్షింపబడుచుండెను. ... సరిగా నుంచబడెను. చెత్తనునింపు కొన్ని పెద్ద బావులలో చెత్త సగము భాగమువరకే వేయబడుచున్నది. అవిపూర్తిగా నింపబడనియెడల అచోట్లలో దోమలు పుట్టకుండ అరికట్టుట సాధ్యముకాదు. అటువంటి సందర్భములన్నియు తగినచర్యకై హైదరాబాదు నగరపురపారిశుధ్యశాఖాధికారికి తెలియచేయబడెను.

జననమరణములు

మెహరు ౧౩౪౩ తో అంతమగువారములో హైదరాబాదు నగరములోను దాని సరిహద్దు గ్రామాలలోను, మొత్తము ౧౪౮ మంది చచ్చిరి. ౧౫౭ మంది పుట్టిరి. మలేరియాచే ౩౪ మందియు, స్ఫోటకముచే ఒకరును, కలరాచే ౦ మందియు, నెత్తురుభేదులచే ౧౪ మందియు, ఇతరరోగాలచే ౯౧ మందియు, అకస్మాత్ప్రమాదముచే నొకరును మరణించిరి. మొత్తము ౭౭ మంది పురుషులును, ౭౨ మంది స్త్రీలును మరణించిరి; ౮౫ మందిపురుషులును, ౭౧ మంది స్త్రీలును జన్మించిరి. హైదరాబాదు మునిసిపాలిటీకిలోబడిన ప్రదేశములోను దాని సరిహద్దుగ్రామాలలోను ౧౩౪౩ ఫ. మెహరు నెలలో మొత్తము ౮౫౦ మంది మరణించిరి. ౭౧౦ మంది పుట్టిరి. మలేరియాచే ౧౪౭ మంది, స్ఫోటకముచే ౭ గురు, కలరాచే ౫౬, నెత్తురుభేదులచే ౬౦, ఇతరరోగాలచే ౪౭౭, అకస్మాత్ప్రమాదములచే ౫ మంది, పాముకాట్లచే ౨ మరణించిరి. ప్లేగుచే ఎవరు చావలేదు. మొత్తము ౪౪౯ మంది పురుషులు ౪౦౧ మంది స్త్రీలు మరణించిరి. ౩౭౪ మందిపురుషులు, ౩౩౬ స్త్రీలు పుట్టిరి.

ప్లేగు

సికింద్రాబాదునుండి వచ్చినయొకరోగి బేగంబజారు కువచ్చి సర్కారీ వైద్యశాలలో ౭ అబాక్ నాడు చనిపోయెను. ఖంసాబాదునుండి వచ్చినమరియొకరోగి వెనుకటిదివసమున మరణించెను ఉస్మానాబాదుజిల్లా కల్లంలో ప్లేగు ఆరంభమైనది

గోషామహాలువీధిలో ముగ్గురు ఒకరు త్రూపుబజారులోను వ్యాధిగ్రస్తులైనారు

సికింద్రాబాదులో ఇదివరకు ౧౭ మంది వ్యాధిగ్రస్తులైరి వారిలో ౧౪మంది మరణించిరి

రెడ్డియువ సర్వసంసిద్ధ ధీరుడు

నవాబ్ సర్ అమీనుజంగుగారిసనదు

రెడ్డి యువక సంఘ దశమ వార్షికోత్సవము

సెప్టెంబరు ౧౩ వ తేది సాయంకాలము రెడ్డి యువక సంఘము యొక్క దశమ వార్షికోత్సవము జరిగెను. అప్పుడు అధ్యక్షత వహించిన నవాబ్ సర్ అమీన్‌జంగ్ బహదర్ గారు ఉపోద్ఘాతమును ముగించి యిట్లు సెలవిచ్చిరి:—

౪౦ ఏండ్ల క్రిందట హైదరాబాదుకు వచ్చినది మొదలుకొని నాకు అనేకులు రెడ్డికులస్థులు మిత్రులును అనుచరులునైయున్నారు. ఆంధ్రదేశమందు రెడ్డికులమునకు ప్రసిద్ధలక్షణమగు విశ్వాసము వారియందు నేనన్నివేళల జూచియున్నాను. దక్కనులో ముసల్మానుల పాలనములోను విజయనగర సామ్రాజ్యములోను యోధులగువారు పూర్వీకులనుండి కూడ వారికి తమ యజమానికి విశ్వాసపాత్రులుగ నుండు లక్షణము సాంప్రదాయ సిద్ధమైయున్నది ఎప్పుడేగాని ఎచటనేగాని నిజముగా రెడ్డియగువాడు కనబడినప్పుడు విశ్వాసనాత్రత్వమును తెలివియును అధికముగా వారియందు నీకు కనబడును. అతనికి జరిగినపని చక్కగా తెలిసియుండును. అతడు దానిని తనకును ఇతరులకు తృప్తికలుగునట్లు యజమానుని యెడ విశ్వాసబుద్ధితో చేయును ... రెడ్లు తమలో తామెల్లు సహాయము జేసికొందురో వారి కంగ... భగవంతుడెఱుగు. వారు అన్ని వృత్తులలోను ... బోవుటకై, ... ఈ ... సద్భావము ... రాజాబహాదూర్ వెంకటరామారెడ్డిగారు ... యున్నది. ... గొప్పపురుషునిగూర్చి నేనెక్కువ ప్రశంసించవలసిన పనిలేదు. కారణమేమనగా హైదరాబాదులో ప్రతిస్త్రీయు ప్రతిపురుషుడును వారి పేరెరుగును ... రాజాబహాదర్‌గారి ... రెడ్డియువకసంఘము చాల వృద్ధికివచ్చినది. ... సాధించిన అభివృద్ధినిగూర్చి ... సంతోషించుచున్నది. ... అభినందించుచున్నాను ... సభలో చర్చింపబడిన విషయములను ... అధ్యక్షత వహించిన ... రెడ్డియువకుల మనస్సులు యేవిధముగ సరియైన మార్గమున నడచుచున్నవో తెలియగలము.

రెండువిషయములమాత్రము నన్నెల్లప్పుడు ఆకర్షించునవి గలవు. ఒకటి నాటకములు. రెండవది స్కౌటులు ... వ్యాప్రదర్శనము. నాచిన్నతనపులోను, నాయుద్యోగకాలములో నాకు సమీప సంబంధము గలరెడ్లు నాకు మిచ్చిన ... యములలో ఆభివృద్ధినొందుట సంతోషము ... చుచున్నది. రెడ్డి స్కౌటు ప్రదర్శనము ... చక్కగా జూపించెను, ఇప్పుడు మనము ... నాటకమును అన్ని బాగుండునని నేను నమ్ముచున్నాను.

అయ్యలారా, మీరు ... రెడ్డి యువకసంఘమునకు గొప్ప ప్రోత్సాహము ... మీకు వందనములు. మీరంటిక ... రెడ్డియువ సర్వసంసిద్ధుడు ధీరుడని జ్ఞాపకముంచుకొ... గా.

మాల్గుజారి మాఫి

నవాబు గులాంమహమూద్ ... ఖాజాబేహబూదు అలీఖాన్ ... నిజామాబాదుజిల్లా గారు నూటకి ౧౨౫ చొ॥ మాల్గుజారీ కమాఫు చేసిరి.

వరదలు మొదలగువాటి శాంతి

కలకత్తాలో యజ్ఞము

కలకత్తా, సెప్టెంబరు 17—

కలకత్తాలోని వేదపండితులును సన్యాసులును మహాలయ పక్షములో విశ్వజిత్ యజ్ఞముచేయ సంకల్పించిరి. ప్రస్తుతము ప్రకృతి ప్రకోపించుటచే భూకంపములు వరదలు కరవులు మొదలగునవి వచ్చుచున్నవని వారి నమ్మకము. కావున ప్రకృతిదేవిని శాంతిపరచి మానవ కళ్యాణముకొరకై యీయజ్ఞము చేయదలచిరి. మానస సరోవరమునుండి వచ్చిన ఒక ఋషిపుంగవుడు ఈయజ్ఞమును జరుపును. ఒకపక్షము దినములగును.

మహాత్మునిసతి ఇంగ్లాండు ప్రయాణము

శ్రీమతి కస్తూరిబాయిగారు మహాత్ముని వెంటలండనుకు పోయి మీరాబాయితోపాటు ఉపన్యాసము లొసంగునను వార్త లండనులో పలువురకుసంతసము గొలిపెను. అనేకచోట్ల ఆమెచే ఉపన్యాసము లిప్పించుటకు ఏర్పాటులు జరుగుచున్నవి. ఆమె తన స్వభాషలో ఉపన్యసించును. స్లేడుకన్య (మీరాబేను) వాటిని ఆంగ్లములోనికి తర్జుమా చేయును. ఆమెకు గాంధిగారియెడ మిక్కుటమగు భక్తియుండుటచే, ఆమెరాక అచటి స్త్రీలలో గొప్ప యుత్సాహము కలిగించుట తథ్యము. ఆమె సందేశమును వినుటకు వారెంతయు కుతూహల పడుచున్నారని హిందూ పత్రికకు తెలిసినది.

మంచూరియాలో భారతీయునకు మంత్రిఅధికారము

తిరువాన్కూరు సంస్థాన వాస్తవ్యుడగు ఎం. పీ. ఎం. నాయరుగారు జపానుదేశమున నివసించుచు నచటి ప్రభుత్వమును బడసెను మంచూరియాదేశమిపుడు మంచూకో అను పేరుతో స్వతంత్రదేశముగా చేర్పడినందున నచట నాయరుగారిని న్యాయశాఖా మంత్రిగా నియమించిరని అడ్వాన్సు పత్రిక ప్రకటించెను.

బంగారురెక్కల పావురము

డర్హములో గనులలో పనిచేయుచున్న జానుస్టబ్బు అనువానివద్ద బంగారురెక్కల ఛాయగల బ్లూకింగు అను పావురమున్నది. అది పందెములలో గెలిచి అనేక ధనము సమకూర్చుచుండును. గత రెండు ఋతువులలోను ౨౦౦ పౌనులు సంపాదించినది. పావురము సంపాదన నాకు చాల సహాయకమగుచున్నది. నిరుడు ఈమెయిదును ౧౫ రోజులు సెలవు పుచ్చుకొని నేను నాభార్యతో ఆరోగ్యస్థలమునకు వెళ్లుట కిందువలన నవకాశము కలిగినది "అని అతడు తెలిపెను

ఒక్కభోజనములో 193 చేపలను తినుట

వాషింగ్టనులో జార్జిస్మిరేను అనువతడు ఒకపూట భోజనములో 193 చేపలను తినెను.

జడ్జిపైనుగెంతి దొంగనుపట్టుకొనుట

వార్సాకోర్టులో నొకజడ్జి ఒక కేసు విచారణచేయుచుండెను. దొంగతనము చేసినందుకు ఒకనికి ఒకసంవత్సరము కఠినశిక్ష విధించెను. అంతలో సాక్షులగదిలో అల్లరి చేయుటచే కోర్టులోనున్న ముగ్గురు కనిస్టేబులును అచటికి వెళ్లిరి. శిక్షింపబడినవాడు బోనులోనుండి గెంతి మెట్లమీదుగా దిగి వీధిలోనికి పరుగిడెను. అదిచూడగానే జడ్జి న్యాయస్థానమునుండి దుమికి తరిమి వానిపట్టి తీసుకొనివచ్చెను. ఈజడ్జి తన యౌవనదశలో చాలదుండిని గెలిచెను.

భారత శాసన సభాసమాప్తి

సిమ్లా, సెప్టెంబరు ౧౭—

"భారత ప్రభుత్వచట్టములో 63 (డి) సెక్షను ననుసరించి భారత శాసనసభ, కౌన్సిలు సమావేశములను గవర్నరు జనరలు సమాప్తముచేసెను.

బెజవాడలో ఇండ్లసోదాలు

సెప్టెంబరు ౧౩ రాత్రి ౧౦ గంటలకు మద్రాసు సి. ఐ. డి. సబు ఇనస్పెక్టరుగారు, బెజవాడ గవర్నరుపేట సబు ఇనస్పెక్టరుగారు బెజవాడ టవును స్పెషల్ డ్యూటీ సబుఇనస్పెక్టరుగార్లు కలసి బెజవాడపట్టణ సోషలిస్టుసంఘ కార్యదర్శి ఇంటూరు వేంకటేశ్వరరావుగారి ఇంట్లో ప్రభుత్వము వారిచే నిషేధింపబడిన గ్రంథములు కలవని వెదకి ౧. సావర్కరుగారియొక్క హిందూపదపాహి అను గ్రంథమున్నూ ౨ కాశీనుండి సంపూర్ణానందుగారు ఈ రోజునుండి, ఈశ్వరదత్తు గారు వ్రాసిన యుత్తరములున్నూ, ఇంకనుకొన్ని పుస్తకములున్నూ పట్టుకొనిపోయిరట. ఇంతవరకు దీనినిగురించి అరెస్టు ఏమీ జరిగియుండలేదు.

భారత శాసనసభ్యులకు నెలకు జీతంల పద్ధతి

సిమ్లా సెప్టెంబరు 14:—

భారత శాసనసభ్యులకు ప్రస్తుతము దినబత్తెము లొసంగుచున్నారు. సమావేశము జరుగుచున్నంతవరకు సభ్యుని కాకొంతకాలము సభకు హాజరైనను హాజరుకాకున్నను సమావేశము జరుగు యూరనున్నప్పుడు దినమునకు రు ౨౦ చొప్పున ప్రస్తుతము యొసంగుచున్నారు. దీని బత్తెములు మానివేసి నెలజీతములు యేర్పాటుచేయవలెనని ప్రభుత్వమువారు సంకల్పించుచున్నారు. సభ్యునకు నెలకు రూ ౪౦౦ చొప్పున చెల్లించి శ్రమను తగ్గించుకొనవలెనని ప్రభుత్వమువారి తలంపు. సభకు హాజరుకాని సభ్యుల సంఖ్య ఇందుమూలమున దగ్గగలదని వీరు భావించుచున్నారు.

దీనివిషయమై నూతన భారత శాసనసభాధ్యక్షుడు తరల ఆలోచించును. ఢిల్లీ సమావేశమున సభ్యులకు ప్రస్తుతపద్ధతి ననుసరించియే అలవెన్సు లభించును.

బాలింతల సౌకర్యములచట్టము

మదరాసురాష్ట్రములో బాలింతలగు కార్మిక స్త్రీల సౌకర్యముగూర్చి వి. యం రామస్వామి మొదలియారుగారి చట్టము విచారించు సెలెక్టుకమిటీవారు సెప్టెంబరు ౭ వ తేది మధ్యాహ్నము విచారణసాగించిరి. బాలింతయగు స్త్రీకిసహాయార్థము నొసగబడుధనము, ఆ స్త్రీకిగాని నామినిగాని. పెంపకసహాయముకూడ వారికిగాని యియ్యవలెనని నిశ్చయింపబడెను. ఈచట్టమునకు వ్యతిరేకముగ నడచువారికి దండనముగా విధింపబడు జరిమానా ౫౦౦ రూ నుండి ౨౫౦ రు. తగ్గింపబడెను. ఈచట్టముక్రింద ఎవరికి ప్రాసిక్యూషనుండకూడదని నిశ్చయింపబడెను. నేరము గావింపబడిన ౬ మాసములలోగా పిర్యాదులు దాఖలు చేయబడవలెను. కాని ఫాక్టరీల ఇన్స్పెక్టరు అనుమతిబడియుండినయెడల పట్టినవముఉ ఈ ౬ నెలలకాలములో మినహాయించవలెను.

నిరుద్యోగనహాయముకై బొంబాయి కార్పొరేషను విధానము

బొంబాయి, సెప్టెంబరు ౧౭:—

బొంబాయి నగరమున ప్రబలియున్న నిరుద్యోగ సమస్యను నివారించుటకు కార్పొరేషనువారు రు ౧౦ లక్షలు ఋణము చేయవలెనని సూచించు కమీషనరు దానిని నిరాకరించుచు నిక్రింది రిపోర్టును స్టాండింగు కమిటీకిని వేడించిరి.—

కార్పొరేషను అధికవైత్య మెప్పటికేసరిగాలేదు. ఋణలపాను ఆచరించుటవలన విపరీతమైన భారము కార్పొరేషను పైనదును, పాశ్చాత్యదేశములలోని పద్ధతి కనుగుణముగా సలహాయున్నది. భారతదేశమునకు పాశ్చాత్యదేశములకు భేదమున్నది. పాశ్చాత్యదేశములలో నిరుద్యోగులకు ప్రభుత్వము జీవనోపాధి చూపించి తీరవలయును. అందుచే జనులను కల్పించును. భారతదేశమున అట్టినిర్బంధములేదు. రు ౧౦ లక్షలు ఖర్చుపెట్టినను ఎక్కువద్రవ్యము సామగ్రికొనుటకే వినియోగపడును, బహుస్వల్పమొత్తమే నిరుద్యోగులకు లభించును. అందుచే రు ౧౦ లక్షలు ఋణము తెచ్చి కట్టడములను నిర్మించుసలహా సమంజసమైనదికాదు."

స్టాండింగుకమిటీ నేడు సమావేశమై కమీషనరు రిపోర్టునువిమర్శించిరి. కమీషనరు అభిప్రాయముతో స్టాండింగు కమిటీవారేకీభవించి ఏకగ్రీవముగా కమీషనరు శిఫార్సును సమర్థించిరి.

కాంగ్రేసునాయకత్వవిషయమై మహాత్ముని ప్రకటన

కాంగ్రేసునాయకత్వమును మహాత్ముడు వదలుకొనదలచియున్నాడని హిందూపత్రికవిలేఖరి తెల్పినదానినిగూర్చి మహాత్ముడు ఖండనచేసియుండెనుగదా! మహాత్ముడిప్రుడు తానుకాంగ్రేసునాయకత్వమును వదలుకొనదలచినది వాస్తవమేనని తెల్పుచు ఒకప్రకటనజేసినాడు. మహాత్ముడు కాంగ్రేసుతోటి సకలవిధ సంబంధమును వదలుకొనదలచియుండెను. కాని గతవారమందు జరిగిన పార్లమెంటరీబోర్డు సమావేశములోను, వార్ధాలో జరిగిన కాంగ్రేసువర్కింగుకమిటీసమావేశములోను మహాత్మునిమిత్రులు పలువురు మహాత్ముడు కాంగ్రేసుతో సంబంధమును వదలుకొనరాదనుచు కొన్ని యభ్యంతరములను తెల్పిరట. వల్లభాయిపటేలుగారు మహాత్ముడు కాంగ్రేసునుండి విరమించుకొనవలసిన సమయము యిపుడాసన్నమైనదని చెప్పినను యితరులు ఆ యభిప్రాయమును ఒప్పుకొనలేదు. అందువల్ల మహాత్ముడు ప్రస్తుతము కాంగ్రేసుతో సంబంధమును వదలుకొను విషయములో తేదినిర్ణయమును అక్టోబరులో జరుగనున్న కాంగ్రేసుసమావేశములో ఈవిషయము చర్చింపబడువంతవరకు ఆపియుంచుటమేలని తలచినాడు.

ఇక మహాత్ముని కాంగ్రేసునుండివిడిపోవుటకు ప్రేరేపించిన కారణములుగూడ వాజ్మాలములో వివరింపబడినవి. కాంగ్రేసులో అనేకముఖ్యులు తన యభిప్రాయములకు విరుద్ధాభిప్రాయములుగల్గి, వారియభిప్రాయములు ఆదరించబడుటకు అవకాశములులేవని యూహించుచున్నట్లు మహాత్మునికి తోచినదట మహాత్ముడవలంభించు విధానమే యిష్టముకాని కాంగ్రేసుముఖ్యులెందరో గలరని మహాత్ముని యనుమానము, తాను కాంగ్రేసులోనున్నప్పటినుండి కాంగ్రేసు తనయొక్క సమ్మోహనములోబడి పనిచేయుచున్నదని లోకమభిప్రాయపడుచున్నది. అని ఎల్లప్పుడు కాంగ్రేసుముఖ్యులు విచారపడుచున్నట్లు మహాత్మునికి తోచినదట వీటినిజమెంతయో తనకు తెలియుటకు అనుమానములను, అభిప్రాయములను దేశమంతటికిని తెలియజేసి కాంగ్రేసువారు వాటిపై తీర్మానించి సుళువుగ నిర్ణయము చేయవలెనని మహాత్ముడు ప్రకటించుచున్నాడు.

తనకును యితరకాంగ్రేసుముఖ్యులకును గలయభిప్రాయభేదములవంటివి తెలుపబడినవి. ప్రతికాంగ్రేసువాడును ఖద్దరును ధరించుచు తాను స్వయముగ నూలువడకువాడై యుండవలెనని మహాత్మునియభిప్రాయము. కాని ఆనేతలంద రంగీకరింపకపోయ్యిగానున్నది.

తర్వాత పార్లమెంటరీబోర్డు నేర్పరచుట ప్రస్తుత పరిస్థితులలో అవసరమని మహాత్ముని యభిప్రాయము. కాని కాంగ్రేసునాయకులు దానిని యిష్టపడలేదు.

తర్వాత సోషలిస్టుల విధానము మహాత్మునికి యిష్టము కాదు.

ఆనేతలు కాంగ్రేసువారు మరియొక గతిలేదనితలచి సత్యాగ్రహవిధానమును చేపట్టియున్నారు. మహాత్ముడు యిదొకమార్గమున్న అది సత్యమార్గమని దృఢవిశ్వాసముతో సత్యాగ్రహ విధానమును అవలంబించియున్నాడు. ఇదియొక స్థూలభేదము.

అన్నిటికంటె ముఖ్యవిషయము ఏమనగా కాంగ్రేసులో నియమోల్లంఘనములు విశేషముగనున్నవి! యిది సహింపరానిది.

కాబట్టి మహాత్ముడు రానున్న బొంబాయి కాంగ్రేసు సమావేశములో కాంగ్రేసు నిబంధనలలో రెండుమార్పులను ప్రతిపాదించునట. ఒకటి సత్యానుసారమైన అహింసాయుక్తమగు పద్ధతిని సాధించుటకు రంగమైనది నాల్గణాలిచ్చువారినందరిని సభ్యులనుగచేయక నూలు వడకువారిని మాత్రమే కాంగ్రేసు సభ్యులనుగ జేసికొనవలెనన్నట్లు విధించుట.

శ్రీమతి కమలా నెహ్రూగారి ఆరోగ్యము

సెప్టెంబరు ౧౫వతేది సాయంకాలము కమలా నెహ్రూగారి టెంపరేచరు ౧౦౦.౫గా ఉండెను. ఆయినను ఆమె హీనముగానుండుట వలన ఆమెస్థితి భయంకరముగానున్నది. ఆమెకేమియు గుండెబాధలేదు.



మహాత్ముని పోనిచ్చుటా లేక ఖద్దరును గౌరవించుటా?

కాంగ్రెసువారికి మంచి విషమస్థితియే వచ్చినది. మహాత్ముడు, కాంగ్రెసువారు నిర్బంధముగా ఖద్దరు వాడుచు స్వయముగా నూలువడుకవలెను. అని పట్టుబట్టినాడు. అయితే కాంగ్రెసులో అనేకులకిది అత్యనిష్టముగానున్నది. కాబట్టి వారు మహాత్ముని ప్రతిపాదనమునకు ప్రతికూలముగ ఓటు చేయవలసియుండును. అట్లుచేసినచో మహాత్ముడు కాంగ్రెసునుండి విడిపోవును. వారితోటే వారియందు విశ్వాసముగల కాంగ్రెసు వర్గంతులు పలువురు చీలిపోవచ్చును. ఇట్లు మంచి ధీశాలును పోగొట్టుకొను విషయమున సంకోచము ప్రతికాంగ్రెసువానికి నుండవలయు. ఇట్లు సందిగ్ధస్థితి

శ్రీయుత వల్లభాయిపటేలుగారు మహాత్ముడు చక్కగా ఆలోచించియే కాంగ్రెసునుండి చాలించుకొనవలెనని తలచినట్లు చెప్పినారు. కాంగ్రెసువారు మహాత్ముని నాయకత్వముక్రింద చేయుండి వారియాజ్ఞలను సంపూర్ణముగా నెరవేర్చుటయా, లేక మహాత్ముని కాంగ్రెసునుండి పోనిచ్చి మరియొకవిధానము నేదైన నవలంబించుటయా నిర్ధారణగా తేల్చవలసిన సమయము వచ్చినదని వల్లభాయిగారు అభిప్రాయపడుచున్నారు. గాంధిమహాత్ముడే యింకొకవిధానము సూచించరాదాయని ప్రశ్న. మహాత్ముడు యింతవరకు సూచించినవిధానము నకన్న వేరొకవిధానమును సూచించజాలడు అని మహాత్ముడే స్పష్టముచేసియుండె. వారిని యింకొక విధానమునకై ఒత్తిడి చేయుటవలన లాభములేదు అని వల్లభాయిగారనుచున్నారు. ఇదంతయునుండగా సోషలిస్టుల భయము ఉపరి మహాత్మునిసూచన యామోదింపబడుచో తమకు కాంగ్రెసులో స్థానమెట్లుండబోవునో యని వారిభయము.

ఇవన్ని పరిస్థితులను కలిపి యాలోచించినతర్వాత తుదకు యీహ యెంతవరకుపోవచ్చుననగా ప్రస్తుతపరిస్థితులలో మహాత్మునిబోటి ధీరుని నాయకత్వము వదలుకొనుటవలన నష్టమెక్కువయని ప్రతివాదులు గ్రహించినవిషయమే. కావున మహాత్ముని నాయకత్వమే స్థిరపడునని నమ్మవచ్చును.

రుమేనియాలో నైజాము రాష్ట్రీయుని కీర్తి

లెఫ్టినెంటు కర్నల్ డాక్టరు నరసింగరావుగుండ్ గారు.

సుభాష చంద్రబోసుగారు ఆరోగ్యముకొరకై యూరపుఖండమునకు వెళ్ళినప్పుడు రుమేనియాదేశములో పర్యటనము సలుపుచుండ, బుకరెస్టు పట్టణమున డాక్టరు నరసింగరావుగారిని కలియు భాగ్యముగలిగినది. ప్రస్తుతము డాక్టరుగారు రుమేనియాదేశదళపు మెడికల్ డిపార్టుమెంటులో లెఫ్టినెంటుకర్నల్ గానున్నారు. వీరిని కలుసుకొనినప్పటి నుండియు బోసుగారికి వీరిజీవితచరిత్రను కనుగొనవలయునని ఉత్సాహము పొడమినది. వారు క్లుప్తముగా వ్రాసిపంపినది బోసుగారు మాడరన్ రెవ్యూ సెప్టెంబరు సంచికలో ప్రచురించిరి

నైజాము రాష్ట్రములోని భువనగిరి తాలూకాలో డాక్టరుగారు జన్మించిరి. పుట్టినది మహారాష్ట్రకుటుంబము. ఈయన మొట్టమొదట బొంబాయిలో విద్య నేర్చుకొనెను. అచ్చట మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణుడైన పిదప కలకత్తా నగరమునకువెళ్ళి స్కాటిష్‌చర్చిన్ కళాశాలలో ఎఫ్.ఏ పరీక్షకు చదువుచుండెను. అప్పుడే నేషనల్ మెడికల్ కళాశాలలో గూడ చేరెను. ఈరెండు పరీక్షలయందును కృతార్థుడైనపిదప ౧౯౧౭ సంలో ఎమ్ ఆర్ సి పి యస్ చదువుటకై లండనునగరమునకు వెళ్ళెను.

టర్కీ-బాల్కన్ యుద్ధము జరిగినప్పుడు టర్కీలో రెడ్డు క్రాస్‌మిషన్ లో చేరి సహాయము చేసెను. షటల్ జాలోవుండిన టర్కీదళమున అనుమానములు సహజముగా పనిచేసెను. వీరి సహాయమునకు ప్రత్యేకముగా టర్కీప్రభుత్వము వారు యీ ద్యాలో ఆర్ మెడల్ఛీ కమాండ్ ఇచ్చిరి. యీ సైనం గ్రామములో గ్రేస్ సెర్బియా, మరియు బల్గేరియా కలసి టర్కీతో తిరిగి యుద్ధము ముగిసినవెంటనే గ్రేసు సైబీరియాకలసి బల్గేరియాని ఓడించినవి. ఈ పై యుద్ధములో రుమేనియా గూడ పాల్గొనినది. టర్కీ-బాల్కన్ యుద్ధములో టర్కీలో చాలాభాగమును బల్గేరియా ఆక్రమించుకొనినందున పైయుద్ధములో టర్కీ తాను ఓడిపోయిన భాగమును తిరిగి గెలుచుకొను ప్రయత్నించెను. బల్గేరియాకు రుమేనియా నాడు వెళ్ళిన [illegible] అప్పుడు టర్కీ రోడ్డు క్రాస్‌మిషన్ రుమేనియాకు మార్చబడె

రుమేనియా [illegible] నియమింపబడిన ఔషధాలయములలో [illegible] పనిచేయుచుండిరి. [illegible] రుమేనియా [illegible] కలరా వ్యాధి ప్రబలినప్పుడు డాక్టరు నరసింగరావు [illegible] సేవ ఆహారము మరియు [illegible] ప్రభుత్వము వారు [illegible] శ్లాఘించిరి (౧౯౧౩).

బాల్కన్ యుద్ధము ముగిసినపిదప మిషన్‌లోని హైందవ ఉద్యోగులు హిందూదేశమునకు మరలివచ్చిరిగాని డాక్టరు నరసింగరావుగారొక్కరే ఇక్కడ నుండిపోయిరి. వారి జీవితమునంతయు రుమేనియాలో గడిపవలెననియే యుద్దేశము.

వారిమిత్రుల సహాయమువల్లను, వారు యుద్ధములో చేసిన సేవవల్లను, త్వరలోనే అచ్చట నేత్ర శస్త్ర చికిత్సాలయములో ఉద్యోగము సంపాదింపగలిగెను. రుమేనియా దేశపు పరీక్షలయందుత్తీర్ణులు కాగానే ౧౯౧౫ లో రుమేనియాదేశపు దళపు మెడికల్ డిపార్టుమెంటులో సబ్ లెఫ్టినెంటుగా చేయబడిరి.

మహాయుద్ధములో ౧౯౧౬ రుమేనియా జర్మనీపై దాడిజరిపెను. ౧౯౧౭ లో డాక్టరుగారు లెఫ్టినెంటుగాను, ౧౯౧౮లో కెప్టెనుగాను ౧౯౨౬లో మేజర్, ౧౯౩౪లో లెఫ్టినెంటుకర్నల్ పదవి స్వీకరించిరి

రుమేనియాలో డాక్టరుగారు నేత్ర చికిత్సలో గొప్ప వైద్యులని పేరుగాంచిరి ౧౯౧౯ నుండి ౧౯౨౨ వరకు బరడ్యియా ఔషధాలయములో పనిచేయుచుండిరి. తరువాత ౧౯౨౨ నుండి ౧౯౨౬ వరకు బుకరెస్టు మిలిటరీ డిపార్టుమెంటుకుచేరిన ఔషధాలయములో పనిచేయుచుండిరి.

డాక్టరుగారు రుమేనియాదేశపు యువతిని వివాహము చేసికొని, ఆమెవల్ల యిద్దరు పుత్రులను బడసెను,

డాక్టరుగారికి రుమేనియాలో గొప్పపేరు ప్రతిష్టలుగలవు. సుభాష చంద్రబోసుగారు వీరిని కలియుటకుమున్నే, కొందరు రుమేనియా మిత్రులవల్ల డాక్టరుగారి కీర్తినివిని యుండిరి. బోసుగారు బుకరెస్టు పట్టణములో వున్నప్పుడు చాలాకాలము వీరివద్దనే గడిపెను. డాక్టరుగారికి అచ్చటపేరు ప్రతిష్టలేగాక, మిలిటరీ ఆఫీసరులను, రుమేనియా దేశస్థులును, మహాగౌరవముతో చూచెదరని బోసుగారు తెల్పుచున్నారు.

వీరి జీవితములో మరియొకగొప్ప విషయముగలదు. వీరు భారత భూమినువదలి చాలాకాలము గడిచినను, ప్రస్తుతము రుమేనియా దేశస్థుడైనను, వారి మాతృభాష, మహారాష్ట్రమును మరువలేదు. హిందీలోగూడ సరళముగా మాటలాడగలరట. చిన్ననాడు నేర్చిన సంస్కృతమునుగూడ వీరు మరువలేదు. సంస్కృత శ్లోకములను, గీతనుండి గీతములను వీరు సంభాషణలో యుక్తముగా ఉపయోగించుచుండునని బోసుగారు వ్రాసినారు.

నైజాము రాష్ట్రీయుల ఉపయోగార్థము వీరి జీవితచరిత్రను క్లుప్తముగా, గోలకొండలో ప్రకటించితిని.

(—కృష్ణ)



పత్రికా ప్రకటన

సర్కారికి మోటరువారుల ఖానూను ననుసరించి ౧౯౩౪ ఫసలీకై మోటారునడిపించు లైసెన్సులయొక్కయు, మోటరు కిరాయల యొక్కయు మొఆయన ౧ అజూరు ౧౩౪౪ ఫ॥ నుండి ౩౦ అజూరు ౧౩౪౪ వరకు సాగలదు. కావున మోటారుబండ్ల యజమానులు తమయొక్కయు, తమ డ్రైవర్లయొక్కయు లైసెన్సులను తిరిగిపొందుటకు కిరాయకొరకును, మోటారు బండ్ల మొఆయినాకు ఏర్పాట్లు గావింపగలరని నమ్ముచున్నాము. వివరములు వేరే ప్రకటింపబడి పంచబడును.

ఇట్లు

మదదుగారు కోత్వాలిబల్దా.

మ. ఘ. వ. నిజాం సంస్థానపు రైల్వే

ప్రకటన

చౌకరేట్ల రిటర్ను టిక్కెట్లు

౧౯౩౪ అక్టోబరు ౧వ తారీఖు మొదలుకొని, నాంపల్లిస్టేషను, సికింద్రాబాదు, జహీరాబాదుల మధ్యను, మహమ్మదాబాదు - బీదరు, ఉద్గీరు (నైజాం)ల మధ్యను ప్రయాణీకులను తీసికొనిపోవు అన్నిబండ్లకును సాధారణముగా ఒక ప్రయాణమునకగుఛార్జిపై ౧½యింతప్రకారము రాను పోనుఉపయోగించు తక్కువఛార్జిటిక్కెట్లు యివ్వబడును. ఈటిక్కెట్లు కొన్నతేది మొదలుకొని మూడవరోజు అర్థరాత్రిలోగా ప్రయాణము ముగించు పక్షమునకే ఉపయోగించును

మూడు యేండ్లకుపైబడినట్టియు ౧౨ యేండ్లకులోబడినట్టియు వయస్సుగల బాలురకు తగ్గ ఛార్జీలలో సగముమాత్రమే తీసికొనబడును.

(ఆజ్ఞచేత)

సికింద్రాబాదు, ౧౯ సెప్టెంబరు ౧౯౩౪ — చీఫ్ కమర్షియల్ మేనేజర్ వ చీఫ్ (ట్రాన్) ఆపరేషన్ సూపరింటెండెంటు

అక్టోబరు మొదటి తేదిలోగానే టికెట్లకొనవలెను. మిగిలిన టికెట్లు దొరకవు.

పరమానంద సికింద్రాబాదు మైసూరుదశరా స్పెషలు ట్రెయిను

త్వరపడండి! అలక్ష్యము అశాభంగము!

సదా ప్రయాణము చేయువారికిని, క్రొత్త ప్రదేశములు చూచువారికిని, అట్టె విద్యార్థులకును, యాత్రికులకును వారివారి నడెల సర్వులకును మైసూరుకు అచ్చటి దశరపండుగ మహోత్సవము చూచుటకును కావేరినదియొక్క కన్యాంబాడి, మొట్టూరు ప్రాజెక్టుల చూచుటకును యిది కోరిపెట్టిన సమయము. తక్కువఖర్చుతో బహుసుఖముగను, నిశ్చింతముగను ప్రయాణము చేయుటకు అనుకూలముకలదు. కావున పరమానంద్ సికింద్రాబాదు మైసూరుదశరా ప్రయాణీకుల స్పెషలు ట్రెయినుకు రావలయునని కోరుచున్నాము.

ఈ మహానందకరమగు ప్రయాణము చారిత్రాత్మకమైనదని యు, మతసంబంధమైనదనియు, విద్యాసంబంధమైనదియును, వృత్తి సంబంధమైనదియు నైయున్నది. విలయనగర బేలూరు హళెబీడు ప్రదేశములలోనున్న కేశవేశ్వరుని యొక్కయు హోయసలేశ్వరుని యొక్కయు దేవాలయములు, అందలి చిత్రవిచిత్రమైన వర్ణాంపశిరముకొని, శిల్పములు చూడగలము. రామానుజాచార్యులవారు వైష్ణవ మతోద్ధారకులు వాసునివసించియున్న మేలుకోటను, జైనమతస్థులకు ముఖ్యమైన శ్రవణబెళుగోల, అచ్చటయుండు ౫౭ అడుగులఎత్తుగల శిలావిగ్రహమును. శ్రీరంగపట్టణమునయుండు శ్రీరంగస్వామి దేవాలయమును. టిప్పుయొక్క దరియా దౌలతుబాగు వేసవిగృహము చూడవచ్చును మరి కోలారు బంగారుగనులు శివసముద్ర జలపాతము అచ్చటనుండు విద్యుచ్ఛక్తి కర్మాగారము చూచుటకు కన్నుల కింపుగానుండును ఇంకను మైసూరునందు జరుగు దశరామహోత్సవము అద్భుతము ఉత్సవమునుగురించి ఎంతివర్ణించినను కొంచవసే అఖిలభారత వస్తుప్రదర్శనము కడురమణీయము. చాలా ప్రసిద్ధికెక్కిన కృష్ణరాజసాగరము, ఇర్విన్ కెనాల్ (Terrace Gardens) అనగా మెట్లవలెనుండు తోటలు మాడ చాల మనోరంజకమును. మరి ప్రపంచమునమున్న ప్రాజెక్టులలో నన్నిటికంటె మహోన్నతమైన మెట్టూరుప్రాజెక్టు ధర్మాకారు అయినను వున్న, హంపి విరూపాక్షమును చూడగలరు యీపై చెప్పబడిన స్థలములన్నియు చూచుటకు రైలు ౧౮౦౦ మైళ్ళు ప్రయాణము చేయవలెను. యీప్రయాణమునకును విడినన్నిటిని చూచుటకును ౧౫ దినములుపట్టును ఒకవేళ హెచ్చిన హెచ్చును. తగ్గిన తగ్గును.

౩వ తరగతి	రూ.	౫౫	రెండుపూటల భోజన ఫలాహారములతో, కాఫీఫలహారము అతో సహా
౨వ తరగతి	రూ	౧౨౦	

యీ స్పెషలు ట్రెయిను సికింద్రాబాదునుండి అక్టోబరు ౧౦వ తేదిన బయలుదేరి మరి అక్టోబరు ౨౫ వతేదీకిన తిరిగి సికింద్రాబాదు చేరును. ఈసంచారమునకు అభిలాషకులు ఈస్పెషలులో చేరి మమ్ముల కృతార్థులను చేయగోరుచున్నాము. వివరములు తెలియగోరు ప్రయాణీకులు క్రిందివారివలన తెలిసికొనవచ్చును —

యస్. పి రావు, ఆర్గనైజర్. C/o గోలకొండ పత్రిక ఆఫీసు, త్రూపుబజారు హైదరాబాదు-దక్కన్

సంస్థాన వార్తలు

పురపాలకుల బాధ్యతలు

తిరువాన్కూరు దివానుగారి ఉపన్యాసము

తిరువాన్కూరు సంస్థాన పురపాలకసంస్థల కడపటి సమావేశమున తిరువాన్కూరు దివాను సర్ మహమ్మదు హబీబుల్లాగారు ప్రారంభోపన్యాసమొసంగుచు, తిరువాన్కూరు సంస్థానమున పురపాలక సంస్థల సమావేశములు సక్రమముగా నిర్వహింపబడుటలేదని ఆక్షేపించిరి. ప్రతి సంవత్సరము సమావేశములు జరిపి పరిపాలనా విధానమున మార్పులను సూచించుచుండిన ప్రభుత్వమునకు చేయూత నొసంగినవారగుదురనియు, ఉన్నత ఆదర్శప్రాయములగు స్థానిక సంస్థలే పునాదులనియు దివానుగారు స్పష్టపరచిరి. సమావేశములమూలమున వివిధపురపాలకసంస్థల కార్యనిర్వాహకులకు పరస్పర మైత్రి కలుగువనిగూడ వివరించిరి. స్థానిక స్వపరిపాలనా సంస్థలు చేయు కార్యనిర్వహణము చాలపవిత్రమైనదనియు మానవప్రకృతిసేవకు దారిని చూపునదియు క్రమక్రమముగా సేవచేయుటకు అనుభవము లభించుననియు, భారతదేశమునకు, ప్రపంచమునకు విశిష్ఠ సేవ చేయుటకు అవకాశముగలదనియు తెలిపిరి.

పరిపాలనావిధానమునగల లోపములు

సంస్థానమున స్థానిక స్వపరిపాలన సంస్థల కార్యనిర్వహణమునగల లోపములను దివానుగారు యీ క్రిందివిధముగా వివరించిరి:—

"పెక్కుసంస్థలకు ఒకవారి దొంకతెను ఒకపక్షప్రముఖులు ఆమోదించిన తీర్మానములను వేరొకపక్షము ఖండించుచుండును. అధ్యక్షుడు మారినవెంటనే పరిపాలనా విధానమునగూడ మార్పుకల్పించుచుండును, పురపాలకసంస్థయొక్క ఉద్దేశ్యమును సంఘసభ్యులు గుర్తించుటలేదు. సభ్యులలో కలహములు చెలరేగిన పౌరులందరికిని వర్తమ కలుగునని సభ్యులు గుర్తెరుంగవలెను. సంఘసభ్యులుగా చేరినవారు పవిత్రకార్యనిర్వహణమును చేయవలసియుండును; ఆదర్శప్రాయులే యీ స్థానమునధిష్ఠింపవలెను. స్వార్థమువదలి ప్రజాసేవకే తాము సభ్యులుగా చేరితిమని తలచుచుండవలెను. ప్రజాసేవయే వీరిగమ్యస్థానమైనచో స్థానిక స్వపరిపాలనసంస్థల అభివృద్ధికెట్టి ఆటంకముండనేరదు. సాంఘిక వైషమ్యముల కిందు తావులేదు. వివిధమతములు, వివిధవర్గములు, వివిధపక్షములనుగూడ సేవజేయుటకిందు అవకాశముగలదు. అందరు కలిసిమెలిసి అభివృద్ధికి పాటుపడవలెను. విద్య, ఆరోగ్యము పరిశుభ్రమైన నీటిసప్లయి మున్నగునవి అందరికి కావలసినవే. వీటికై కృషిసల్పునప్పుడు సాంఘిక వైషమ్యముల కవకాశమెక్కడిది? స్థానిక స్వపరిపాలన సంస్థయందైన నావను నడుపునప్పుడు సాంఘిక వైషమ్యమనెడి [illegible] తగులకుండ కెప్టను శ్రద్ధవహింపవలసియుండును."

ప్రభుత్వసౌకర్యము

ప్రభుత్వమువారు తగుసౌకర్యము కలిగించుకొనుటవలన పరిపాలనా విధానమున లోపము లేర్పడుచున్నవను ఆరోపణను దివానుగారు సహించరని పెలుసగుచు సంస్థలవారికి వేడికను ఆదాయవ్యయపట్టికలను ప్రభుత్వము తనిఖీచేయుచున్నదనుటచే నెంతవరకు నిజమనిఖ్యానింపబడు కొన్ని సౌకర్యము కలిగించుకొనవలెనని తెలిపిరి. పురపాలకసంస్థల చట్టమునకు విరుద్ధముగా సులువులకు కష్టప్రయత్నము అనవసరముగా సౌకర్యము కలిగించుకొనవలెనని విస్పష్టపరచిరి.

పటాలపు మార్పులు

తిరువాన్కూరు సర్వజాతులకు స్థానమిచ్చు ఏర్పాటు

తిరువాన్కూరు మహారాజాగారు రాష్ట్రములోని ప్రజలందరును సైన్యమున ప్రవేశించుటకు అధికారముకలవారినిగ చేయుటకు, కొద్దికాలమునుండి యోజించుచున్నారు. తిరువాన్కూరు పటాలపు భావిప్రభుత్వమునకును మన్త్రిలో తద్దపత్తు తెరయు ఇచ్చుచున్నవి. నూతనముగ నేర్పరుపబడు సైన్యము "తిరువాన్కూరు స్టేటుదళము" అని పిలువబడును. దేవాలయములకు సంబంధించినపనుల చూచుకొను పటాలములలోని ఒకభాగమునకు హిందువులకుమాత్రమే ప్రవేశము కలిగియుండును.

బరోడాలో క్రొత్త ఆజ్ఞ

బరోడా, సెప్టెంబరు:— బరోడాలో శాశ్వతకార్యసభను నిర్మింపవలెనన్న ఆయ్యది బ్రిటిషు హిందూదేశమునకు కూడ కొంద్ర తెరచింపగలదు.

కాఫురకుల ఆరోగ్యమును ధ్వంసపరచు సోగచేరకుండునట్లు ప్రతిబంధకమునకు శాసనమొకటి రూపొందింపబడెను. పొగతాగుటను నిర్బంధించుటకు ఒకశాసనమును చేయుచు, కట్టములోని షరతులను మీరినచో దుర్వ్యయముగా శిక్షవిధింపబడును. మొదట బరోడాపట్టణములో మాత్రము ఈచట్టము అమలులోకి తేబడును.

కపుర్తల రాజ్యములో హిందూసిక్కుల సత్యాగ్రహము

కపుర్తల, సెప్టెంబరు ౧౮

సంస్థానమందలి పరిస్థితులు భయముకు గొల్పుచున్నవి. అతిక్రమముగ మార్పులు సంభవించుచున్నవి. ముసాఫి అధికారులు హిందువులను సిక్కులను అణచివేయుచున్నారు. ఫగ్వారాను కేంద్రస్థలముగ నుంచుకొని చాలకాలమునుండి వారనుభవించు కష్టముల తొలగింపుడనుచు హిందువులు సిక్కులును సత్యాగ్రహమును జూపుచున్నారు. మొట్టమొదటి ఆరుగురు డిక్టేటర్లతోచేరి, మున్నదిమంది యిప్పటివరకు అరెస్టయిరి. అరుదినమున అరెస్టు గాబడుటకై ముగ్గురువంతున పంపుటకై హిందువులు సిక్కులుచేరి తగు ఏర్పాటుగావించిరి.

ఝాబువా ప్రభువుకు సెలవు ఆజ్ఞ

ఝాబువా సంస్థానాధిపతి సంస్థానమును విడిచి పోవలసినదిగ ఇండియా ప్రభుత్వమువారు కోరినందులకు ఫలితముగ నిప్పుడు సంస్థానముయొక్క డిప్యూటీ పొలిటికలు ఏజంటగు రాII సాII రామనారాయణ మల్హోత్రాగారిని సంస్థాన పరిపాలకునిగ నియమించియున్నారని తెలియుచున్నది. సంస్థానముయొక్క భావి పరిపాలనా విధానమును గూర్చి కొన్ని సూచనలు గావించుటకుగాను సంస్థానప్రజల పక్షమున నొక రాయబారవర్గము త్వరలోనే ఇండోరునకు అధికారులను సందర్శింప బోవుచున్నారని తెలియుచున్నది.

వింతలు, విశేషములు


మనుష్యస్త్రీకి త్రాచుపాము పుట్టుట

అది కరవగా పోదరు నామె బ్రతికించుకొన్న విధము

మదరాసు రాజధానిలో అయ్యంపేటకు అనతిదూరమున నున్న పుత్తూరులో రామస్వామి అను వానిభార్య గర్భవతియై కొన్నెల ఉదరమున తరచుగా కలుగుచుండెను. ఆమె స్మృతితప్పి పడిపోవుచుండెను. గత ఆగష్టునెలలో ఆమె పడిపోవుచుండెను. గత ఆగష్టునెలలో ఆమె ప్రసవమైనది. ఒక త్రాచుపాము పుట్టినది. దానినామె చాలప్రేమతో పెంచుచుండెను. ఆమెను యీపాము తొలిచూలుబిడ్డ. అదివరకు బిడ్డలులేరు. ఈనెలలో ఆపాము ఒకనాడు తనతల్లి తమ్ముని కరచెను. అతడు స్మృతితప్పి పడిపోయెను. అప్పుడు ఆమె అచటలేదు. అచటనున్నవారు కోపముతో ఆపాము చంపివేసిరి. తరువాత ఆమెవచ్చి చచ్చినపామును స్మృతితప్పిపడియున్న తమ్ముని చూచెను. తనతమ్ముని ఆపాము మొదట కరచినచోట అచట తాను మరలకరచి అరకమును ఆమె పీల్చెను. కొన్ని నిమిషములకతడు లేచెను. అతడిప్పుడు సుఖముగానున్నాడని అయ్యంపేటనుండి ఒకడు తనకరమున నొక దినపత్రికకు వ్రాసెను.

బొంగందానియింట్లో సన్యాసిశవము

కాశీ, సెప్టెంబరు ౧౧.— కాశీలో కాంటోన్మెంటులో ఒక బోగముదానియింట యువకుడగు సన్యాసిశవము దొరికెను. పోలీసువారువచ్చి శవమును పరీక్షచేయుటకై ఆసుపత్రికి పంపిరి. డాక్టరు విషమువలన మరణించెనని నిర్ణయించిరి.



పాముకాటుకు అద్భుతచికిత్స ఉచితము

కందుకూరు తాలూకాలో సింగరాయకొండ గ్రామమునకు బసులకొండకు ౧ా మైళ్లదూరమున నున్న సన్నంపూడి గ్రామములో కొలిమీద కాటువేసెను. వెంటనే తల్లిదండ్రులు సింగరాయకొండకు తీసికొనివచ్చిరి. అచ్చటి డాక్టరతని పరీక్షించి ప్రాణము పోయినదనే చెప్పెను. కాని వృద్ధిమ్మారతను అలవిడువక రైల్వేఅధికారుల సహాయముతో పోలిసెడ్డి పాలెం స్టేషనుమాస్టరున్న, ఉచితముగ మంత్రవైద్యముచేయుచున్న సుప్రసిద్ధ మాంత్రికులును వసు పాముల నరసయ్యగారికి తంతివార్త నిచ్చిరి. కొంతసేపటికే పిల్లవానికి స్మృతివచ్చెను.

నాగదేవత ఎలుకలను పంపుట

ఈ సెప్టెంబరునెల ౧౨వ తేదిన ప్రసిద్ధిగాంచిన శ్రావణ ఉత్సవము జరుగును. ఈ మూనియానా జిల్లాయందు జరుగు గొప్ప ఉత్సవములలో ఇదియొకటి. ఇది నాగదేవతపూజచేయు వేడుక. దీనినిగూర్చిన గాధయొకటిగలదు. దేవాలయపు మాహాత్మ్యమునగల చోట్లయందు లెక్కకురాని సర్పములు గలవు. ఇవి సాధారణ సర్పములవలెగాక కొన్ని నిబంధనలకు లోనైయుండును. భక్తులను అవి కరువవు. భక్తులుగాక ఈ ఉత్సవములందు పాల్గొనకుండువారిపై నాగదేవతకు కోపము గలిగెనేని, అట్టివారిండ్లకు ఎలుకలను పాములను ఆదేవత పంపును. చాల స్వదేశీ సంస్థానముల యెల్లలు యీ చోటికి దగ్గరగ నున్నందున, వాటిమధ్యగల వైరముల సాధించుకొనుటకు, అనగా వారివారి కసితీర్చుకొనుటకు వింతకన్నను వేరొకమంచి సమయము చిక్కదు. అందుచేత తగుప్రయత్నము లన్నియు చేయుదురు. పోలీసువారు ఎంత విపులముగ కార్యములు జేయుచున్నను, కలహములు జరుగకతప్పవు. ఈసంవత్సరము ఇట్టి పరిస్థితులలో జిల్లా కాంగ్రెసు సంఘమువారు ఒక రాజకీయ మహాసభనుకూడ సమావేశపరతురు.

ఒక సం॥ నీరే ఆహారము

త్రివేంద్రము: సెప్టెంబరు

మదరాసు విశ్వవిద్యాలయమువారి బి. ఏ. పరీక్షలో నెగ్గి తిరువాన్కూరు సంస్థానమున సబురిజిస్ట్రారుగానున్న కృష్ణపిళ్లెగారు ఒక సంవత్సరమునుండి కేవలము నీళ్లమాత్రమే త్రాగి జీవించుచున్నారు. ఈ౧౨నెలలో నుమ్మీతులబలత్కారముచేసిన ౬ తడవలుమాత్రము పిళ్లెగారు భోజనముచేసిరి. పిళ్లెగారికెట్టి ఆయాసము నులేదు. చాలదూరము నడచుచుందురు. అన్నిపనులను బాగుగా చేయుచున్నారు. శ్రీమహాదేవి అను దేవత అనుగ్రహమువలననే పిళ్లెగారికీశక్తి కలిగినది. గాని మందులవలనను మంత్రములవలనను కలుగలేదు. ఆయన యీ రహస్యము ను తనబిడ్డకుకూడ తెలిపెను వారుకూడ భోజనము చేయకుండ యుండగలరు. ఇతని స్వగ్రామము చంగనచేరి. ఇతడు త్వరలోనే గాంధిమహాత్ముని సందర్శించుటకు వెళ్లను. అక్కడ శుద్ధపాద్యమిలో గాంధి మహాజీవి సందేశమును పిళ్లెగారు స్వయము గా మహాత్మునకు తెలుపవలెనని దేవి ఆజ్ఞాపించినట్లు పిళ్లెగారు తెలుపరి" అని త్రివేంద్రములో నాక కేరళభాషా దినపత్రికలో ప్రకటింపబడెను.

౧౯ ఏండ్లు ౬౨ అంగుళాలు

కొలంబో సెప్టెంబరు; ౧౨

కొలంబోకు ౧౦ మైళ్ళదూరమునమున్న మలవానిగ్రామమున దేవిసామి అనుయువకుడుకలడు. అతనివయస్సు ౧౯ యేండ్లుగాని అతడు ౬౨ అంగుళములు పొడుగుగనుండుటచే ౩ యేండ్ల బాలునివలె కనబడును. అతడు మంచిబుద్ధిగల సంగతులనుకూడ తెలుపును గాన చాలమంది అతనికడకు వెళ్ళుచున్నారు.

భూతవైద్యుడు—యముని జ సహోదరుడు

రంగూన్, సెప్టెంబరు ౮ —

మోలఅన్‌ టిన్ అను బాలికను ఒక బర్మీయునికిచ్చి వివాహముచేసిరి కాని కొన్నాళ్లకే ఆమెకుపిచ్చియెత్తెను. తండ్రుల అనుజ్ఞపై ఒకభూతవైద్యుడు వైద్యము ప్రారంభించెను. ఇచ్చవచ్చినట్లు చేయుమని అంగీకారముతో తండ్రి అనుజ్ఞ యిచ్చెను.

అంతటితో భూతవైద్యము ప్రారంభింపబడెను వైద్యుడు రెక్కలువిరచి పిల్లను స్తంభమునకు కట్టి బెత్తముతో బాదుట కారంభించెను. వెంట్రుకలతో ఆమెను పట్టి డబ్బిపై ఊరవనారంభించెను పొట్టపైనను, గొంతుపైనను త్రొక్కెను, బాలిక యొంటిపైన గాయములైనను కూడ మంత్రవైద్యుడు వెనుదగ్గలేదు. మరునాడు ఒకకొనను తుర బాలికపొట్టపై బెట్టి

దానిపైకెక్కి త్రొక్కెను, మరునాడే బాలిక అసువులు విడిచెను. తరువాత మంత్రవైద్యుని అరెస్టుచేసి తెయ్యాట, మాకోర్టులో విచారణకుపెట్టిరి.

ఒక్కరోజున ౭ గురు బిడ్డలు

ఎటావా, సెప్టెంబరు ౧౫

ఎటవా అను గ్రామమున ఒక బ్రాహ్మణస్త్రీకి ఒకరోజున ఏడుగురు శిశువులు పుట్టిరి కాని వారందరును ఆ నాడే మృతినొందిరి తల్లి ఆరోగ్యముగా నున్నది.

ముచ్చట్లు

అధికారి పక్షపాతము

చూశారా, కొందరు అధికారులు ఏదో ఒక విధమున తమ ప్రతిష్ఠకు నష్టమురాకుండ చేసుకొనుటకై పడుపాట్లు. బొంబాయిలో రావుబహదర్ నారాయణ ఆతల్లేఅవు దుర్మరణ విచారణాధికారి ఒక వారముక్రిందట శనివారము విచారణలో ఒక శవానికి బదులు యింకొకశవాన్ని తెచ్చినాడట, ఇది తప్పేకదా దీనివల్ల క్రికెట్కు సందర్భంలో న్యాయమునకు కూడా తంటాలు రావచ్చునుగదా! చిక్కింది రా అంది అనుకున్నారు మన పత్రికావిలేఖరులు. ముఖ్యంగా ఎక్కడగాని సామాన్యజనానికి ఏదో ఒక అధికారిమీద తంటానుగూర్చి వినడంఅంటే ఒక రకమైన ఆకర్షణ సామాన్యంగా జనానికి ఏందుచేస్తుందో ఆవిషయమైచేయడమేకదా పత్రికలు మొదటచేసేపని. సరే ఈ రావుబహద్దరుకుమాత్రం ఈ సంగతి తెలకుండా ఉందా? వార్తాపత్రికల కెక్కించావో దండయ్యా! అని అయన పత్రికావిలేఖరులను బ్రతిమాలుకొన్నాడు వాండ్లు వింటారా? సాయంకాలం అయ్యేసరికి కొన్ని బొంబాయి పత్రికల్లో జరిగిన వాస్తవమంతా పూసగుచ్చినట్లుగా బైటపడ్డాది. రావుబహదర్ గారికి అధికారిమంటతలకెక్కింది పత్రికా విలేఖరులపయిన కసిబట్టారు వారు. ఇదివరకువారు విలేఖరులకు కొన్ని సౌకర్యా లిచ్చివుండేవారట. అవిఅన్ని యిప్పుడు ఒక్కసారిగా రద్దుఅన్నారు. ఇటాగే ఉంటాయి సాధారణంగా యిప్పటి తప్పుచేసే అధికారుల చర్యలు పత్రికలమీద బొంబాయి పత్రికల విలేఖరులు దీనిపయిన ఏంజేస్తారో చూడవాలె

* * * *

ఆత్మరక్షణలో మరిఒకనికి దెబ్బ నేరమా?

సాధారణంగా పబ్లిక్ ప్రాసెక్యూటర్లు అనేవారు ప్రభుత్వపక్షాన్నే సమర్థిస్తుంటారు, వారు సర్కారి వకీళ్లే. న్యాయం యింకోవైపునా వీరు ప్రభుత్వంవారు ఏదైనా నేరాన్ని ఒకరిమీద పెట్టి న్యాయస్థానానికి తీసుకోవస్తే ఆమోపిన నేరం నిజమేఅని రుజువుచేయడానికి ముప్పతిప్పలు పడుతుంటారు ఈ ప్రాసెక్యూటర్లు. అయితే ఈ సాధారణమైనదానికి విరుద్ధంగా ఒకటి ఈమధ్య జరిగింది. ఇందులో సర్కారుతరఫున వాదించడానికి ఏర్పాటుచేయబడ్డ ప్రాసెక్యూటరు నేరస్తురాలి నత్తిమీదనే దాన్ని తీసేసినారు. జరిగిన విషయం యిది. పోయిన మేనెల (యిప్పటికిమూడు నెల్లక్రిందట) ౯వ తేది మాలోబీబిఅనే ఆమెభర్త షేక్ జాసీర్ అనేఆయన ఊళ్లోలేకుండా ఉన్నప్పుడు ఆమె ౪ ఏండ్లబిడ్డతో కూడా రాత్రినిద్రపోతుఉన్నాది. ఆసమయంలో ప్రక్కయింట షేకుసకీం ఆమె యింటిముందు తడికతలుపు తెరిచేదానికి యత్నించాడట. ఆశబ్దం వినడంతోటే ఆమె మంచి లావుకఱ్ఱ తీస్కొని లోపలిగడియ తీయడానికి ప్రయత్నిస్తూ ఉన్న ఆషేకు సకీం వేళ్లమీద సూటిగా వేసింది. ఒకటికాదు రెండుకాదు. ఎన్నిదెబ్బలు తింటాడు దొంగషేకు. ఎట్లాగైతో చెయ్యిబైటికి లాక్కొని నెత్తురు కారుతూంటే పరుగెత్తిపోయినాడు. మర్నాడు ఆదొంగ పెధవ సూర్యోదయాన్నే చూడనే చూడలే.

ఈవ్యవహారంగా షేకుసకీం చావుకు కారకురాలని ఆమెపై పోలీసులు కేసు. ఆ స్త్రీయే తాను వచ్చినవాడు ఎవడో తనకు తెలీదనీ, వాడివల్లతనకు తనబిడ్డకు, తనసొత్తుకు, ఏంనష్టం వస్తుందోఅని భయంతోగదా ప్రతియోగం చెయ్యవాల్సి వచ్చిందని సమాధానంచెప్పింది. ప్రాసెక్యూటరు న్యాయబుద్ధి కరిగింది. "ఆత్మప్రాణరక్షణార్థంగా ఆమెచేసినపని శిక్షించవాల్సిందికాదు, మెచ్చవాల్సింది. కాబట్టి మోపిననేరాన్ని సర్కారువారు తీసేయాల్సింది" అని శిఫారసుచేశారు ప్రాసెక్యూటరుగారు న్యాయాధికారికి సెషన్సుజడ్జికూడ ఈఅభిప్రాయంతో ఏకీభవించారు. ఇంక ఆఖరున అడిషనలు జిల్లామేజస్ట్రేటు సలహాతో నేరము తీసివేయడమే కాకుండా స్త్రీకి బహుమానంకూడా శిఫారసుఅయింది.

ప్రకటన.

యిందుమూలముగా మీకు తెలియజేయునది యేమనగా జి. సత్యనారాయణగారు, స్పెషల్ రిప్రజెంటెటివ్, సికింద్రాబాద్. వారిని కంపెనీ సెర్విసెస్ నుంచి ౧౮-౭-౩౮ నుంచి తీసివేయడమైనది. గనుక కంపెనీ సంబంధమైన వ్యవహారములు వారితో జరుపుటగాని, కంపెనీ సంబంధమైన ద్రవ్యము వారికి యిచ్చుటకాని చేయకూడదు.

బి. నరసింహం,
మేనేజరు.

గోలకొండపత్రికా కార్యాలయమున వెలకుదొరుకు గ్రంథములు

హిందువుల పండుగలు	0_8_0
ఉచ్ఛల విషాదనాటకము	0_12_0
శిశురక్షణ	0_12_0
కృష్ణార్జున సంవాదము	0_6_0
సంఘోద్ధరణ	0_6_0
కర్నూలురాజ వంశావళి	0_2_0
కృష్ణాలహరి	0_1_0
సుధాలహరి	0_2_0
జీడికంటిరామ శతకము	0_1 0
బమ్మెరపోతనామాత్యవిజయము (హరికథ)	0_1_6
తిప్పన్నచరిత్ర	0_1_6
రఘునాథ	0_1_0
చారుమీనారు	0_1_0
పంచముల చరిత్ర	0_3_0
హాలీకల్దారు జంత్రి	0_2_0
కౌల్లు కుబూలియ్యతులు 100 కి	2_0_0
ప్రాంసరీనోట్లు ,,	2_0_0

వలయువారు:—
గోలకొండపత్రికాలయము తూపుబజారు
హైదరాబాదు (దక్కన్).

REG. No. N. 45

Reg. No. M. 2185

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy.